



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 137 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-





2024-26 ఏపీ పర్యాటక రంగంలో స్వర్ణయుగం 7





వికసిత్ భారత్‌లో 2047 నాటికి భారతదేశం సంపూర్ణంగా అభివృద్ధి 4





దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆహారం కలుషితం 4





రోడ్డు భద్రతే ప్రాణరక్షణ 5




## అమరావతికి క్వాంటం వాలీ..

# దేశానికి గేమ్ ఛేంబర్

**రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది - క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు**

**అమరావతి క్వాంటం వాలీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రి జితేంద్రసింగ్, సీఎం నారా చంద్రబాబు నాయుడు**


**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటమ్ వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం. హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు మిగతా .. 2లో..



### భారత సంతతి కమ్యూనిటీ ఉన్న

## రెండో అతిపెద్ద దేశం మలేషియా

**ప్రధాని నరేంద్రమోదీ**



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేషియా అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇరు దేశాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మలేషియా వెళ్లిన ప్రధానికి రాజధాని నగరం కౌలాలంపూర్‌లో ఘన స్వాగతం లభించింది. ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు ఈ పర్యటన కొనసాగుతోంది. ఇద్దరూ కలిసి ఒకే కారులో కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించిన వేదిక వద్దకు చేరుకున్నారు. సెలామత్ దటాంగ్ మోదీజీ (మోదీజీకి స్వాగతం) అంటూ ప్రవాస భారతీయులు మన ప్రధానిని ఆహ్వానించారు. "రోటీ కనై-మలబార్ పరోటా, మిగతా .. 2లో..

## ఏపీ పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు జరిగింది. ఉగాది, రంజాన్ నేపథ్యంలో.. ఇంగ్లిష్ పరీక్షను మరుసటి రోజుకు వాయిదా వేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మొదట ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఇంగ్లిష్ పరీక్ష మార్చి 20న జరగాల్సి ఉంది. దీనిని మార్చి 21కి మార్చారు.

### 'బూతుల' నాయకులకు పోలింగ్ బూత్‌లో

## సమాధానం చెప్పాలి

**భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** అ బూతులు మాట్లాడే నాయకులకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో సమాధానం చెప్పాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. విశాఖ జిల్లా పెందుర్తిలో శనివారం బాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో వెంకయ్యనాయుడు పాల్గొని ప్రసంగించారు. కొంతమంది

### విద్యార్థుల సమస్యపై

## స్పందించిన డిప్యూటీ సీఎం పవన్



**కొండాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులు తెలిపిన సమస్యపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలంలోని చల్లగిరిగెల గ్రామ విద్యార్థులు 3 కి.మీ దూరంలో ఉన్న గజ్జల వారిపల్లె ప్రాథమిక పాఠశాలకు విద్యా శాఖ ఏర్పాటు చేసిన ఆటోలో నిత్యం వెళ్తుంటారు. ఈమార్గం సరిగా లేకపోవడంతో వర్షాలు కురిస్తే నడవడానికి కూడా వీలు కాదు. వాహనాలు ఇరుక్కుపోతుంటాయి. స్థానిక అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో వారు పడుతున్న ఇబ్బందులను పోస్టు చేశారు. వీటిని చూసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి.. సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఆయన ఆదేశాలతో స్థానిక అధికారులు రూ.86 లక్షలతో ప్రతిపాదనలు చేయగా.. అనుమతులు వచ్చాయి.

### రాహుల్ ఆరాటమంతా

## హెడ్‌లైన్స్ కోసమే

**రిజిజు విమర్శలు**



**విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శలు చేశారు. హెడ్‌లైన్స్‌లో నిలిచేందుకు ఆయన ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో శనివారం మీడియాతో మాట్లాడారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించింది. తమ 60 ఏళ్ల మిగతా .. 2లో..

### కాంగ్రెస్‌ను ఓడించేందుకు

## భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

**తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**పరిగి విశ్వం వాయిస్ న్యూస్ :** రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. "గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని మిగతా .. 2లో..

### వైకాపా నేత జోగి రమేశ్‌పై

## నాన్‌బెయిలబుల్ కేసు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌పై నాన్‌బెయిలబుల్ కేసు నమోదైంది. జగన్ పర్యటనలో పోలీసు విధులకు ఆటంకం కలిగించారని.. ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఎస్‌ఐ రవి వర్మ ఫిర్యాదు చేశారు. బైక్ ర్యాలీ, జన సమీకరణ, పబ్లిక్ న్యూసెన్స్ మిగతా .. 2లో..

### ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్, బోర్డుసభ్యుల ఆహ్వానం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, మిగతా .. 2లో..

## తెలిసీ కల్తీ నెయ్యిని అనుమతించినవారు శిక్ష అనుభవిస్తారు : ఎల్వీ సుబ్రహ్మణ్యం




**విశాఖ, విశ్వం వాయిస్ న్యూస్ :** లడ్డూలో కల్తీ నెయ్యి కలపడం చాలా తప్పిదమని తితిదే పూర్వ ఈవో, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. తప్పు చేసినవారు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారని మండిపడ్డారు. ఈటీవీ ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. "లడ్డూలో స్వచ్ఛమైన నెయ్యి లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతింటే ఊరుకోరు. కల్తీ లడ్డూను రాజకీయం చేయకూడదు. తితిదే ఛైర్మన్ పదవి అనేది సామాన్యమైనది కాదు. తితిదే ధర్మకర్తల మండలి భక్తిపూర్వకంగా వ్యవహరించాలి. నాణ్యత లేదని తెలిసీ నెయ్యిని అనుమతించినవారు ఈ జన్మలోనే మిగతా .. 2లో..

### కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే..

## రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా? ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### అమరావతికి క్వాంటం వాలీ..

# దేశానికి గేమ్ ఛేంజర్

దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం. రైతుల భూ త్యాగంతో నిర్మితమవుతున్న రాజధాని అమరావతి ప్రపంచానికి ఓ నమూనా. ప్రజలు మరో 30-40ఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. సాంకేతికత గొప్పతనాన్ని అందిపుచ్చుకునే ప్రధాని మనకు ఉండటం అదృష్టం. కుప్పంలో ఏడో తరగతి విద్యార్థి ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు సృష్టించాడు. రాష్ట్రంలోని 50లక్షల మంది యువత ఏఐ నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలి. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, మెడ్ టెక్, స్పేస్ సిటీ లాంటివి రాష్ట్రంలో అందుబాటులో తెస్తున్నాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి. భారత దేశపు క్వాంటమ్ భవిష్యత్తు కేంద్రంగా అమరావతి నిలవనుండటం చరిత్రాత్మకం. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరా. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారు" అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

**క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు. "ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో? క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుంది" అని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో అతిపెద్ద దేశం మలేషియా

కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు, తెహ్ టారిక్.. మనం కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరు దేశాల ప్రజలకు సుపరిచితమే. మలేషియాప్రధాని అన్వర్ ఇబ్రహీం, నేను ఎప్పటినుంచో స్నేహితులం. ఆయన ప్రధాని కాకముందునుంచే పరిచయం ఉంది" అని అన్నారు. ఆయన మంచి సింగర్ అని గుర్తుచేశారు. ఇటీవల ఆయన పాడిన ఓ భారతీయ పాట వీడియో వైరల్ అయింది. దానిని ఉద్దేశించి సరదాగా స్పందించారు. ఆయనకు ప్రముఖ తమిళనటుడు ఎంజీఆర్ పాటలు ఇష్టమని వెల్లడించారు. "2026లో ఇది నా తొలి విదేశీ పర్యటన. మీరంతా సంక్రాంతి పండగ చేసుకున్నారని అనుకుంటున్నాను. తమిళ సంతతికి చెందిన వారు ఇక్కడ శతాబ్దాలుగా నివసిస్తున్నారు. వివిధ రంగాల్లో వారు సేవ చేస్తుండటం గర్వకారణం. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్ తమిళనాడుకు చెందినవారే" అని గుర్తుచేశారు. ప్రపంచంలోని పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న అంశాన్ని మోదీ ప్రస్తావించారు. గతంలో భారత్‌ను పెద్ద మార్కెట్‌గా చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందన్నారు. వృద్ధి విషయంలో భారత్‌ను విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నారని పేర్కొన్నారు.

# సమాధానం చెప్పాలి

రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఫ్యాషన్ అయిపోయిందన్నారు. అలా మాట్లాడితే పేపర్లలో వేస్తారని భావిస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు సక్రమంగా మాట్లాడే సత్తాలేక తల్లిదండ్రులు, ఇంట్లో వాళ్ల గురించి మాట్లాడే దుస్థితి వచ్చిందన్నారు. అన్ని పార్టీల నాయకుల్లోనూ ఈ పరిస్థితి ఉందన్నారు. కొందరు పద్ధతిగా.. మంచిగా ఉంటున్నారన్నారు. అసందర్భ ప్రసంగాలు చేసే వారికి ప్రజలు నిశ్శబ్దంగా ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే అసెంబ్లీ, పార్లమెంటులో వారిని చూసి భవిష్యత్తు తరాలు మంచిని నేర్చుకుంటాయన్నారు. ఈ విషయాన్ని రాజకీయ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు.

# నాన్‌బెయిలబుల్ కేసు

చేశారని.. రోడ్లు బ్లాక్ చేశారని, ప్రజలకు ఇబ్బందులు కలిగించారని జోగిపై ఫిర్యాదు చేశారు. సున్నిత ప్రాంతాల్లో రెచ్చగొట్టేలా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# హెడ్‌లైన్స్ కోసమే

పాలనలో దేశాన్ని బలహీనపరిచిన కాంగ్రెస్‌ను ప్రజలు ఇక విశ్వసించరు. వార్తల్లో నిలవాలన్న తాపత్రయంతోనే రాహుల్ గాంధీ అసంబద్ధ వాదనలు చేస్తున్నారు. అయితే ఇవన్నీ ఎలాంటి ఫలితాలను ఇవ్వవు" అని రిజిజు విమర్శించారు.

40-50 మంది విపక్ష ఎంపీలు దూసుకొచ్చారు: రిజిజు

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం లేకుండానే లోక్‌సభలో ఆమోదం తెలిపిన సంగతి తెలిసింది. ఆ పరిణామంపై రిజిజు మాట్లాడారు. "ఆ రోజు 40-50 మంది విపక్ష ఎంపీలు స్పీకర్ చాంబర్‌లోకి దూసుకెళ్లారు. సరైన పద్ధతిలో మాట్లాడలేదు. అప్పుడు నేను కూడా చాంబర్‌లోనే ఉన్నాను. అప్పటికే లోక్‌సభలో ప్రధాని మాట్లాడేందుకు షెడ్యూల్ ఖరారైంది. వారి తీరు చూసిన తర్వాత ప్రధాని సభకు రాకపోవడమే మంచిదనే నిర్ణయం తీసుకున్నాం. మేం అధికారంలో ఉన్నాం. మేం మార్షల్స్‌ను ఉపయోగించొచ్చు. కానీ మేం అలా చేయాలనుకోలేదు. అందుకే ప్రధాని మాట్లాడకుండానే తీర్మానానికి ఆమోదం లభించింది" అని మంత్రి మాట్లాడారు.

# భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా? పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాల ముసుగులో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది" అని సీఎం హామీ ఇచ్చారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?

చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

## తెలిసీ కల్తీ నెయ్యిని అనుమతించినవారు శిక్ష అనుభవిస్తారు : ఎల్వీ సుబ్రహ్మణ్యం

శిక్ష అనుభవిస్తారు. ఉద్యోగులు ఈ ఘటనతోనైనా మేల్కొని చైతన్యంతో పనిచేయాలి. ఇలాంటి తప్పులు మళ్లీ జరగకుండా ఏం చేయాలో ఆలోచించాలి. పీఠాధిపతుల సూచనలను తితిదే తీసుకోవాలి" అని ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు.

# నందిగామ సమీపంలో ట్రావెల్స్ బస్సు దగ్ధం..

**తప్పిన పెను ప్రమాదం - కేసర టోల్‌గేట్ వద్ద మంటలు**
**డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితం - వరుస బస్సు ఘటనలతో ప్రజల్లో భయం**



**నందిగామ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బస్సు కంచికచర్ల మండలం పరిధిలోని కేసర టోల్‌గేట్ వద్దకు చేరుకోగానే బస్సు వెనుక భాగంలోని ఇంజిన్ నుంచి పొగలు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పొగలు గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను దిగిపోవాలని సూచించడంతో పెను ప్రమాదం తప్పింది. కొద్ది సేపటిలోనే బస్సు పూర్తిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమైంది. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రయాణ సమయంలో బస్సులో మొత్తం ముప్పై తొమ్మిది మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. అందరూ సురక్షితంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఇటీవల వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బస్సు ప్రయాణం అంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### జగన్ పర్యటనలకు

# పోలీసుల అనుమతుల్లేవు..

**హోంమంత్రి అనిత హెచ్చరిక - అనుమతులు లేకుండా జిల్లాల పర్యటనలు**
**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? జోగి రమేష్‌పై కేసు నమోదు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించేటప్పుడు పోలీసుల అనుమతి తీసుకోవడం లేదని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జగన్ వివిధ జిల్లాల్లో పర్యటించే సమయంలో పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదని ఆమె పేర్కొన్నారు. ఈ విధంగా అనుమతులు లేకుండా పర్యటనలు చేస్తే ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. కనీస విచక్షణ లేకుండా ఇష్టానుసారం పర్యటిస్తానంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హోంమంత్రి హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రతి రాజకీయ పర్యటనకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా, మాజీ మంత్రి జోగి రమేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ పర్యటన సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ ఎస్ రవి వర్మ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జగన్ పర్యటన నేపథ్యంలో జన సమీకరణ చేయవద్దని పోలీసులు జోగి రమేష్‌కు ముందుగానే నోటీసులు జారీ చేసినప్పటికీ, వాటిని ఉల్లంఘించి భారీ జన సమీకరణతో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారని ఆరోపించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న అభియోగంతో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# జగన్ పాలన అంటే ఆటవిక రాజ్యమే..

**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు - వైసీపీ హయాంలో హింసకు ప్రోత్సాహం**
**- దేవాలయాలు, పార్టీ కార్యాలయాలపై దాడుల ఆరోపణలు - పరాజయానికి జగన్ చేతులే కారణమన్న వ్యాఖ్య**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆటవిక రాజ్యం ఎలా ఉంటుందో జగన్ ప్రజలకు చూపించారని ఆయన మం డిపడ్డారు. జగన్‌కు ఆటవిక రాజ్యానికి ప్రతీకగా బహుమతి ఇవ్వొచ్చని వ్యం గ్యంగా వ్యాఖ్యానించారు. వైసీపీ ఆటవిక రాజ్యంలో హింసాత్మక ఘట నలను జగన్ స్వయంగా ప్రోత్సహించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. దేవాలయాలపై, రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయించిన చరిత్ర వైసీపీదేనని అన్నారు. ఇటువంటి ఘటనలు రాష్ట్ర శాంతిభద్రతలను దెబ్బతీశాయని, ప్రజల్లో భయాందోళనలు పెంచాయని విమర్శించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, బూతులు తిట్టి తన్నులు తిన్నవారిని పరామర్శించేందుకు జగన్ వెళుతున్నారని ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో వెళ్లి విద్వేషాల వెనుక తానే ఉన్నానని జగన్ పరోక్షంగా ప్రకటిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. తెనాలిలో హింసాత్మక గుంపులను పరామర్శించి, ఇలాంటి వారిని తాను ప్రోత్సహిస్తానన్న సందేశం ఇచ్చారని ఆరోపించారు. జగన్ చర్యల వల్లే ఆ పార్టీ శాసనసభలో వంద యాభై ఒకటి స్థానాల నుంచి పదకొండు స్థానాలకు పడిపోయిందని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని, లేకపోతే రాజకీయంగా పూర్తిగా పాతాళానికి పడిపోవడం ఖాయమని హెచ్చరించారు. ప్రజలు హింసను కాదు, శాంతిని కోరుకుంటారని ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్ గా అమరావతి

**క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో యువతకు ఉజ్వల భవిష్యత్తు - భూమి పూజతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవానికి బీజం!**
**సీఎం చంద్రబాబు కృషి ప్రశంసనీయ - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదే గమనాన్ని మార్చే ఒక మహా అద్భుతానికి అమరావతి వేదికగా నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు శనివారం సీఎం శ్రీ చంద్రబాబు చేతులమీదగా జరిగిన భూమి పూజ రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పబోతుందని వెల్లడించారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటుకావడం రాష్ట్రానికే గర్వ కారణమని వ్యాఖ్యానించారు. క్వాంటం టెక్నాలజీతో యువతకు హైస్కిల్ ఉద్యోగాలు రావడమే కాకుండా... సరికొత్త ఆవిష్కరణలకు అమరావతి కేంద్రంగా ఉండబోతుందని పేర్కొన్నారు. సీఎం శ్రీ చంద్రబాబు నాయకత్వంలో అమరావతి గొప్ప పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్ గా రూపుదిద్దుకోవడం ఖాయమని పేర్కొన్నారు. కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఉండబోతుందన్నారు.

**నాడు హైటెక్ సిటీ.. నేడు క్వాంటం వ్యాలీ**

దేశంలో ఇప్పటికే 25 క్యూబిట్ల సామర్థ్యంతో కేవలం రెండు క్వాంటం కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ చెప్పారు. అమరావతిలో ఏకంగా133 క్యూబిట్ల సామర్థ్యంతో అత్యంత ఆధునిక క్వాంటం కంప్యూటర్ సెంటర్ ఏర్పాటుకు సీఎం శ్రీ చంద్రబాబు కృషి చేయడం ఆయన దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచంలో తొలిసారిగా 2019లో కమర్షియల్ క్వాంటం కంప్యూటర్ను ప్రఖ్యాత ఐబీఎం సంస్థ ఆవిష్కరించిన ఏడు సంవత్సరాల్లోనే అమరావతిలో దానికి సీఎం శ్రీకారంచుట్టడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవాన్ని తెచ్చిన శ్రీ చంద్రబాబు కృషితో ఏర్పాటు కాబోతున్న క్వాంటం వ్యాలీ నవ్యాంధ్ర ఆర్థిక వ్యవసకు కూడా వెన్నెముకగా ఉండబోతుందని కొనియాడారు కేంద్ర సంస్థలు, బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు, ఇతర సంస్థలు ఏర్పడబోతున్న అమరావతిలో క్వాంటం వ్యాలీ రాక సరికొత్త ఒరవడి సృష్టించబోతుశీదన్నారు చెప్పారు. గత వైకాపా పాలనలో అమరావతి అభివృద్ధి ఘోరంగా దెబ్బతినిశీదని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## కళ్ళు మూసి తెరిచే లోపు.. జగన్ జోస్యమిదే!

తప్పు ఎవరైతే చేస్తారో వారిని చట్టబద్ధంగానే శిక్షిస్తామని జగన్ అనడం విశేషం. వారిని న్యాయ స్థానాలలో నిలబెట్టి మరీ శిక్షలు పడేలా చూస్తామని అన్నారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మరోసారి తనదైన రాజకీయ జోస్యం చెప్పారు. వైసీపీ వారికి ధీమా కలిగించేలా కూడా ఆయన మాట్లాడారు, ఏపీలో రాజకీయాల గురించి ఆయన మాట్లాడుతూ జరిగేది చెబుతూనే జరగబోయేది కూడా చెప్పారు, జగన్ ఆత్మ విశ్వాసంతో ఈ వ్యాఖ్యలు చేశారు అనుకున్నా అవి మాత్రం ఆసక్తికరంగా సంచలనంగా ఉన్నాయి.

జస్ట్ కొంతకాలమే :

జగన్ ఎపుడూ ఒకే మాట అంటూ వస్తున్నారు. 11 సీట్లకే పరిమితం అయి వైసీపీ ఓడిన నాడు కూడా అయిదేళ్ళే కదా ఇట్టే గడచిపోతాయని ఆయన అన్నారు. ఆ తరువాత అదే మాటను రిపీట్ చేస్తూ వచ్చారు. ఇక ఆయన ఏ వేదిక మీద మాట్లాడినా వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అంటూ వచ్చారు, నిన్నటి మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద మీడియాతో మాట్లాడినా నేడు మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటి వద్ద మాట్లాడినా జగన్ చెప్పేది ఒక్కటే జస్ట్ కొంతకాలమే కూటమి ప్రభుత్వం ఉంటుందని.

ఇలా గడిస్తే చాలు : ఏముంది అపుడే రెండేళ్ళు గడచిపోయాయి, కళ్ళు మూసి తెరచే లోపు మరో మూడేళ్ళు కాలం ఇట్టే గడిచిపోతుంది అని జగన్ కామెంట్స్ చేశారు ఇక వచ్చేది ఆరు నూరు అయినా వైసీపీ ప్రభుత్వమే అని ఆయన నిబ్బరంగా చెబుతున్నారు. తమ ప్రభుత్వం రాగానే ఎవరినీ విడిచిపెట్టే సమస్యే లేదని జగన్ మరోసారి స్పష్టం చేశారు. అరాచకం సృష్టించిన నాయకులను కానీ అలాగే గూండాలను వారికి సహకరించిన పోలీసులను సైతం వదిలేది లేదని ఆయన గట్టిగానే చెబుతున్నారు.

అక్కడ నిలబెట్టి మరీ : తప్పు ఎవరైతే చేస్తారో వారిని చట్టబద్ధంగానే శిక్షిస్తామని జగన్ అనడం విశేషం. వారిని న్యాయ స్థానాలలో నిలబెట్టి మరీ శిక్షలు పడేలా చూస్తామని అన్నారు. మాజీ మంత్రులు అంబటి జోగి రమేష్ ల ఇళ్ళ మీద దాడులు పోలీసుల సమక్షంలోనే జరిగాయని ఇది ఆటవీక పాలన కాక మరేమిటి అని జగన్ ప్రశ్నించారు. పక్కా పథకం ప్రకారమే కాపు బీసీ నేతల ఇళ్ల మీద దాడులు చేస్తున్నారు అని జగన్ ఆరోపిస్తున్నారు. ధీమా ఏమిటో : ఏపీలో వచ్చేది కచ్చితంగా వైసీపీ ప్రభుత్వమే అని జగన్ అంటున్నారు. 2029 లో తాము అధికారంలోకి రాబోతున్నామని రెండేళ్ళ ముందే ఆయన ప్రకటిస్తున్నారు. మరి జగన్ ధీమా ఏమిటి అన్న చర్చ సాగుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం మూడు పార్టీలతో కలసి బలంగా ఉంది. బీజేపీ దాని మిత్రులు కలసి పోటీ చేసిన చోట ఎక్కడా ఓటమి జరిగిన దాఖలాలు లేవు. అలాంటిది ఏపీలో ఎందుకు వ్యతిరేకంగా జరుగుతుంది అన్నది కూడా చర్చ గా ఉంది.

సోలోగా పోటీ అంటే : సరే ప్రజా వ్యతిరేకత అంటూ అయిదేళ్లు పాలన చేసిన ప్రభుత్వం మీద ఉంటుంది అనుకున్నా మూడు పార్టీలు కలిస్తే ఓటు షేర్ ఎంత తగ్గినా సోలోగా పోటీ చేస్తే వైసీపీ కంటే ఎక్కువే ఉంటుందన్నది రాజకీయ లెక్కలు చెబుతున్నాయి. బీభత్సమైన వ్యతిరేకత వచ్చిన సందర్భాలలో మాత్రమే కూటములు కట్టినా ఓటములు సంభవిస్తాయి. మరి కూటమిని దారుణమైన ప్రజా వ్యతిరేకత ఉందని జగన్ భావిస్తున్నారా తొలి రెండేళ్ళలోనే వ్యతిరేకత ఎంతో కొంత ఉందని అది ఎన్నికల నాటికి తారస్థాయికి చేరుకుంటుందని అంచనా కడుతున్నారా లేక గ్రౌండ్ రిపోర్ట్స్ ఆయన రివ్యూ చేసి చెబుతున్నారా లేక రాజకీయ వ్యూహంలో భాగంగా



ప్రత్యర్థులను హెచ్చరించడానికి చెబుతున్నారా అన్నది పక్కన పెడితే జగన్ మాత్రం వైసీపీ తప్పక వస్తుందని అంటున్నారు. అది క్యాడర్ లో అయితే జోష్ నింపుతోంది. మరి మూడేళ్ళలో ఏమి జరుగుతుంది అంటే జోస్యాలే తప్ప ఎవరూ వాస్తవాలు అయితే ఈ రోజుకి చెప్పలేరు. సో వెయిట్ అండ్ సీ.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## గనుల శాఖ సర్వేయర్ ఆస్తులు రూ.6 కోట్లు

**వేర్వేరు ప్రాంతాల్లో అనిశా అధికారుల తనిఖీలు**

**అబ్దుల్ ఆసిఫ్, అధికారుల తనిఖీల్లో లభ్యమైన సొత్తు**



**మార్కాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రకాశం జిల్లా ఒంగోలులోని గనుల శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో సర్వేయర్-2గా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ ఆసిఫ్ అక్రమాస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అనిశా నెల్లూరు డీఎస్పీ రామ చంద్రుడు ఆధ్వర్యంలో పలు బృందాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాయి. శుక్రవారం సాయంత్రం వరకు జరిగిన ఈ తనిఖీల్లో సుమారు రూ.6 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను అధికారులు గుర్తించారు. అబ్దుల్ ఆసిఫ్ ప్రస్తుతం ఒంగోలులో పనిచేస్తుండగా.. ఆయన స్వస్థలమైన మార్కాపురం, అత్తగారి ఊరైన కనిగిరి, గతంలో పనిచేసిన నెల్లూరు, గుంటూరుతో పాటు ప్రస్తుతం అతని కుటుంబం నివాసముంటున్న విజయవాడలోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆసిఫ్‌ను ఒంగోలులో అదుపులోకి తీసుకుని విజయవాడలోని నివాసానికి తీసుకెళ్లి మరీ తనిఖీలు చేశారు. పెద్దఎత్తున స్థిర, చరాస్తులను గుర్తించారు. రెండు రెసిడెన్షియల్ ఫ్లాట్లు, ఒక ప్లాటు, 22 ఎకరాల వ్యవసాయ భూమి, రూ.2.82 లక్షల నగదు, 620 గ్రాముల బంగారు ఆభరణాలు, అరకేజీ వెండి వస్తువులు, రూ.3.54 లక్షల విలువైన ప్రామిసరీ నోట్లు, 16 వాచీలు, రూ.15 లక్షల విలువైన బీమా పత్రాలను గుర్తించారు. ఒక కారు కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్ చెల్లించినట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఈ తనిఖీల్లో ఒక బ్యాంకు లాకర్ తాళాన్ని గుర్తించిన అధికారులు నిబంధనలను అనుసరించి దాన్ని తెరవనున్నారు. అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## రైలు పట్టాలపై బాంబులు పెట్టాం

**జిహాదీ పేరుతో రైల్వే అధికారులకు బెదిరింపు లేఖ**

**వందేభారత్ రైళ్లకు భద్రత పెంపు - వందేభారత్ రైల్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు**



**రెజిమెంటల్‌బజార్, విశ్వం వాయిస్ న్యూస్ :** రైలు పట్టాలపై బాంబులు పెట్టి వందేభారత్ రైలును పేల్చేందుకు సిద్ధంగా ఉన్నా మని జిహాదీ బృందం పేరుతో రైల్వే అధికారులకు ఆగంత కుల నుంచి లేఖ రావడంతో జీఆర్పీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. రోజూ సికింద్రాబాద్ నుంచి బయలుదేరి వెళ్తున్న వందేభారత్ రైళ్లలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపడుతున్నారు. ఈ నెల 3న సికింద్రాబాద్ రైల్ నిలయంలోని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు హైదరాబాద్‌లో ఉంటున్న అజ్ఞాత వ్యక్తుల నుంచి ఓ లేఖ వచ్చింది. వందేభారత్ రైలును పేల్చడానికి రైలు పట్టాలపై బాంబులు అమర్చామని, ఎక్కువగా ప్రాణనష్టం జరుగుతుందని అందులో రాశారు. జిహాదీ బృందం పేరుతో నలుగురి పేర్లు కూడా ఉన్నట్లుగా తెలిసింది. ఈ మేరకు అధికారులు రైల్వే ఆర్పీఎఫ్ అధికారుల ద్వారా సికింద్రాబాద్ జీఆర్పీకి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. వందేభారత్ రైళ్లకు భద్రతను కట్టుదిట్టం చేశారు.

## తాటిచెట్టుపైనే గీత కార్మికుడి మృతి




**తంగళ్లపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రమాదవశాత్తూ మోకు జారి.. తాటిచెట్టుపైనే ఓ గీత కార్మికుడు ప్రాణాలు కోల్పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం ఈ విషా దకర ఘటన చోటు చేసు కుంది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సాయిలి కిషన్‌గౌడ్ (39) గీత కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. రోజు మాదిరిగానే సాయంత్రం గ్రామ శివారులో ఉన్న తాటిచెట్లు ఎక్కారు. ఓ చెట్టుపైకి చేరుకున్నాక కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తూ మోకు కిందకు జారడంతో తలకిందులుగా వేలాడి అక్కడే మృతిచెందారు. ఫైర్ సిబ్బందితోపాటు ఎస్సై ఉపేంద్ర చారి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కిందకు దింపారు. కిషన్‌గౌడ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

## పెళ్లిలో తప్పించుకున్నాడు..

**హనీమూన్ వెళ్తుండగా దొరికిపోయాడు**

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవలే పెళ్లి చేసుకున్న అతడిని.. వివాహ వేదిక వద్దే అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు యత్నించగా తప్పించుకున్నాడు. కానీ, హనీమూన్ వెళ్తుండగా దొరికిపోయాడు. మహారాష్ట్రలోని సతారాలో ఈ వ్యవహారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్షయ్ కదమ్ అనే యువకుడు గతేడాది డిసెంబరులో కొంతమందితో కలిసి ఉత్తర్‌ప్రదేశ్ షాజహాన్‌పుర్‌లోని ఓ హోటల్‌లో విధ్వంసం సృష్టించాడు. సిబ్బందిపై దాడి చేశాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకోగా.. వారితోనూ దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనలో అతడితోపాటు మరో నలుగురిపై కేసు నమోదైంది. అప్పటినుంచి అతడు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. దీంతో అతడి ఆచూకీ గురించి చెప్పిన వారికి రూ.25 వేల రివార్డు ఇస్తామని పోలీసులు ప్రకటించారు. ఇటీవల మహారాష్ట్రలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అతడు వివాహం చేసుకుంటున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే, అప్పటికే పెళ్లి తంతు పూర్తిచేసుకుని అక్కడినుంచి పరారయ్యాడు. అనంతరం.. హనీమూన్ వెళ్తుండగా సతారా జిల్లాలో పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

## గురుద్వారా వెలుపల ఆప్ నేత కాల్చివేత

**పంజాబ్‌లో దారుణం**

**చండీగఢ్, విశ్వం వాయిస్ న్యూస్ :** పంజాబ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేత లక్కీ ఒబెరాయ్‌ని గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపారు. జలంధర్ మోడల్ టౌన్‌లోని గురుద్వారా వెలుపల శుక్రవారం ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. లక్కీ ఒబెరాయ్ శుక్రవారం ఉదయం గురుద్వారాకు వచ్చి కారులో తిరుగు పయనమవుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం మీద వచ్చిన దుండగులు ఆయన మీద 8-10 సార్లు కాల్పులు జరిపారు. తీవ్ర రక్తస్రావం అయిన ఒబెరాయ్‌ని గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. ఒబెరాయ్ భార్య గతంలో ఆప్ అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. హత్య ఘటనపై ప్రతిపక్ష నేతలు స్పందించారు. అధికార పార్టీకి చెందిన నాయకుడికే రాష్ట్రంలో భద్రత లేదని, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరవయ్యాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బిజినెస్ వాయిస్

బంగారం, వెండి దూసుకెళ్తున్న టైమ్‌లో

## ఈ 5 మ్యూచువల్ ఫండ్స్ మీ తలరాతను మార్చేస్తాయి!




గతంలో ప్రాధాన్యత కోల్పోయిన కమోడిటీలు ఇప్పుడు అద్భుతమైన రాబడులనిస్తున్నాయి. బంగారం 151 శాతం, వెండి 200 శాతానికి పైగా పెరిగాయి. భూగోళ రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా కొరత, మౌలిక సదుపాయాల ఖర్చుల వలన వీటి డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో, కమోడిటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారులు దృష్టి సారిస్తున్నారు. గత దశాబ్ద కాలంగా పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలలో కమోడిటీలకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. ఈక్విటీల బలమైన సమ్మేళనం, రుణ స్థిరత్వంతో కమోడిటీలు పెద్దగా హైలెట్ కాలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత ఐదు సంవత్సరాలలో కమోడిటీ పెట్టుబడిదారులకు ఆశ్చర్యకరమైన రాబడిని అందించింది. బంగారం దాదాపు 151 శాతం, వెండి 200 శాతానికి పైగా రాబడిని ఇచ్చింది. 2025 తర్వాత వారి పనితీరు ఈక్విటీ, డెట్ వంటి వాటిని అధిగమించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా కొరత, మౌలిక సదుపాయాల వ్యయం, శక్తి పరివర్తన వస్తువుల డిమాండ్‌ను మరింత బలోపేతం చేశాయి. ఈ వాతావరణంలో పెట్టుబడిదారులు ఇప్పుడు కమోడిటీ మ్యూచువల్ ఫండ్‌ల వైపు దృష్టి సారిస్తున్నారు. కమోడిటీలలో బలమైన హోల్డింగ్‌లతో ఐదు మ్యూచువల్ ఫండ్‌లు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎస్‌బిఐ గోల్డ్ ఫండ్**

ఎస్‌బిఐ గోల్డ్ ఫండ్ అనేది బంగారంపై దృష్టి సారించిన మ్యూచువల్ ఫండ్. ఈక్విటీమాస్టర్ ప్రకారం దాని మొత్తం పెట్టుబడులలో 98.73 శాతం వస్తువులలో ఉన్నాయి, అయితే 1.27 శాతం నగదు, నగదు సమానమైన వాటిలో ఉన్నాయి. 2025 డిసెంబర్ 31 నాటికి ఫండ్ ఖాఖవీ రూ.107.75 బిలియన్లు.

**టాటా రిసోర్సెస్ అండ్ ఎనర్జీ ఫండ్**

టాటా రిసోర్సెస్ అండ్ ఎనర్జీ ఫండ్ తన పెట్టుబడులలో 98.46 శాతం ఈక్విటీలలో ఉండగా 1.54 శాతం నగదు, ఇతర సాధనాలలో ఉంది. రంగాల వారీగా ఇది లోహాలు, మైనింగ్‌లో 23.19 శాతం పెట్టుబడులు, చమురు, గ్యాస్, ఇంధన స్టాక్‌లలో 19 శాతం పెట్టుబడులు పెట్టింది. మార్కెట్ క్యాప్ ఆధారంగా ఫండ్ 54.17 శాతం లార్జ్-క్యాప్, 18.70 శాతం మిడ్-క్యాప్, 27.13 శాతం స్మాల్-క్యాప్ స్టాక్‌లను కలిగి ఉంది.

**ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ కమోడిటీస్ ఫండ్**

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ కమోడిటీస్ ఫండ్ 96.16 శాతం ఈక్విటీలలో, 0.15 శాతం డెట్‌లో, 3.70 శాతం నగదు, ఇతరులలో పెట్టుబడులు పెట్టింది. రంగాల వారీగా ఫండ్ పెట్టుబడి 40.62 శాతం లోహాలు, మైనింగ్‌లో, 28.25 శాతం రసాయనాలలో, 15.56 శాతం నిర్మాణ సామగ్రిలో ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 36.32 శాతం లార్జ్-క్యాప్, 34.17 శాతం మిడ్-క్యాప్, 29.51 శాతం స్మాల్-క్యాప్ స్టాక్‌లు ఉన్నాయి.

**యాక్సిస్ సిల్వర్ ఎఫ్‌ఓఎఫ్**

యాక్సిస్ సిల్వర్ ఎఫ్‌ఓఎఫ్ అనేది దాదాపు పూర్తిగా వెండిపై ఆధారపడిన ఫండ్. దాని పెట్టుబడిలో 100.64 శాతం యాక్సిస్ సిల్వర్ ఇటిఎఫ్‌లో ఉంది, -0.64 శాతం రుణం, నగదు సర్దుబాట్లలో ప్రతిబింబిస్తుంది. ఈ ఫండ్ నేరుగా వెండి ధరల కదలికలపై ఆధారపడి ఉంటుంది. అధిక అస్థిరత కారణంగా దీనిని ప్రధాన పెట్టుబడిగా కాకుండా వ్యూహాత్మక పెట్టుబడిగా పరిగణిస్తారు.

**కోటక్ నిఫ్టీ కమోడిటీస్ ఇండెక్స్ ఫండ్**

రంగాలవారీగా కోటక్ నిఫ్టీ కమోడిటీస్ ఇండెక్స్ ఫండ్ విద్యుత్తులో 20.08 శాతం, పెట్రోలియం ఉత్పత్తులలో 18.73 శాతం, సిమెంట్‌లో 15.21 శాతం, ఫెర్రస్ లోహాలలో 14.28 శాతం, నాన్-ఫెర్రస్ లోహాలలో 6.15 శాతం పెట్టుబడులు పెట్టింది. మార్కెట్ క్యాప్ ఆధారంగా ఫండ్ లార్జ్-క్యాప్ స్టాక్‌లకు 80.80 శాతం, మిడ్-క్యాప్ స్టాక్‌లకు 19.20 శాతం ఎక్స్‌పోజర్ కలిగి ఉంది.


## హోండా షైన్.. ఈ బైక్ మైలేజీ ఎంత ఇస్తుందో తెలిస్తే అవాక్కవుతారు!




మార్కెట్లో రకరకాల బైక్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. తక్కువ ధరల్లోనే బెస్ట్ మైలేజీ ఇచ్చే బైక్స్ ఎన్నో వస్తున్నాము. చాలా మంది అధిక మైలేజీ ఇచ్చే బైక్‌ల కోసం చూస్తుంటారు. అలాగే హోండా నుంచి ఓ అద్భుతమైన బైక్ అందుబాటులో ఉంది. తక్కువ ధరల్లో బెస్ట్ మైలేజీ ఇస్తుంది.. హోండా షైన్ 100 నేడు కమ్యూటర్ బైక్ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందిన బైక్‌లలో ఒకటి. ఇది తక్కువ ధరల్లోనే అద్భుతమైన మైలేజీ అందించే బైక్‌లలో ఒకటి. ఇది ముఖ్యంగా రోజువారీ ప్రయాణికులు, మధ్యతరగతి కుటుంబాలకు నమ్మకమైనది ఉంటుంది. ఇది హీరో స్ప్లెండర్ ప్లస్‌తో నేరుగా పోటీపడుతుంది. హోండా షైన్ 100 ఢిల్లీలో రూ.64,004 (ఎక్స్-షోరూమ్) ధరకు లభిస్తుంది. అయితే దీని ఆన్-రోడ్ ధర రూ.77,425 వరకు ఉంటుంది. హోండా షైన్ 100 98.98cc ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో PGM-FI, eSP టెక్నాలజీతో పనిచేస్తుంది. ఇది 7.38 PS పవర్, 8.05 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రోజువారీ నగర డ్రైవింగ్‌కు సరిపోతుంది. 4-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇది ట్రాఫిక్‌లో సౌకర్యవంతంగా ఉంటుంది. కేవలం 99 కిలోల బరువుతో ఉండే ఈ బైక్ ఇరుకైన వీధుల్లో కూడా సులభంగా వెళ్లవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 85 కి.మీ. హోండా షైన్ 100 ఇంధన సామర్థ్యం దాని అతిపెద్ద హైలైట్. కంపెనీ ప్రకారం, ఈ బైక్ లీటరుకు 65 కి.మీ ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. దీని ఫ్యూయల్ ట్యాంకు 9 లీటర్. హోండా షైన్ 100 అతిపెద్ద బలం దాని తక్కువ నిర్వహణ ఖర్చు. హోండా దృఢమైన, నమ్మదగిన నాణ్యత గణనీయమైన ఖర్చులు లేకుండా దీర్ఘకాలిక నిర్వహణను నిర్ధారిస్తుంది. కంపెనీ 3 సంవత్సరాలు లేదా 42,000-కిమీ వారంటీని అందిస్తుంది. షైన్ 100 సర్వీసింగ్ ఖర్చు కేవలం రూ.800-1,200 వరకు ఉంటుంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ఉంటుంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 08 ఫిబ్రవరి 2026

4

www.viswamvoice.com


## వికసిత్ భారత్‌లో 2047 నాటికి

# భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి

**2047 నాటికి ఆంధ్రను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలిపేందుకు సీఎం కృషి - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని 2047 నాటికి భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢమైన చర్యలు చేపడుతున్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే.రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక ప్రవేటు (మంజీరా) కన్వెన్షన్ హాల్‌లో 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. అదే దిశగా, 2047 కల్లా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఏడు శాతం వృద్ధిరేటు ప్రధాని దార్శినికతకు నిదర్శనం అని, గతంలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడిన భారతదేశం, నేడు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం వెనుక ప్రధాని దార్శినికత ఉందని మంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా భారతదేశం గత కొంతకాలంగా సగటున ఏడు శాతం వృద్ధిరేటు సాధిస్తోందని అన్నారు. లక్షలాది మంది యువతీ యువకుల అభిప్రాయాలు, వారి ఆలోచనలు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 2026-27 కేంద్ర బడ్జెట్‌ను రూపొందించామని పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని అన్నారు.

**యువతకు ఉపాధి, రాష్ట్రాభివృద్ధికి కీలక కేటాయింపులు**

రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హైస్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు యువతను ప్రోత్సహించే దిశగా తయారీ రంగం, బయోఫార్మా ఇండస్ట్రీ, స్పోర్ట్స్ గూడ్స్, ఐటీ రంగం వంటి కీలక రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో గణనీయమైన కేటాయింపులు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. అలాగే రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హై స్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకు కూడా విమానయానం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో విమానాల తయారీని ప్రోత్సహించేందుకు అవసరమైన విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, విశాఖపట్నం రైల్వే జోన్ పనులకు కేంద్ర బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిగాయని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఆయా రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

### ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు

## కనీస భద్రత లేదు

**ఒకే మంచంపై ఏడు మందికి పైగా విద్యార్థులకు చికిత్స**

**మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి**




**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గం మారేడిమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాల నందు ఫుడ్ పాయిజన్‌కు గురై 91 మంది విద్యార్థులు అస్వస్థకు గురై రంపచోడవరం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి అనంతరం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలను మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులు ఒక్క మంచం మీద ఏడు నుంచి ఎనిమిది మంది ఉన్నారని అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులకు కనీసం భద్రత లేకుండా పోయిందని, ఫుడ్ పాయిజన్లు పదేపదే మరణాల సంభవిస్తున్న అధికారులు చలనం లేకుండా ఉన్నారని, హాస్టల్ సిబ్బంది విద్యార్థుల పట్ల కనీస బాధ్యత లేకుండా ఉంటున్నారని, విద్యార్థులకు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు చూసుకోవడానికి ఏఎన్ఎంలు అందుబాటులో ఉండటం లేదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల జడ్పీటిసి పండా వెంకటలక్ష్మి రామకృష్ణ , ఎంపీపీ బంధం శ్రీదేవి, మారేడుమిల్లి మండల జడ్పీటిసి గొర్లె బాలాజీ బాబు, ఎంపీపీ సార్ల లలిత కుమారి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, మారేడుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ రెడ్డి, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఐ.పోలవరం సర్పంచ్ కుంజం రామక్రిష్ణ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, ఎంపీటీసీ వంశీ గారు, రత్న రాజు,రుతు,పూజ, శ్రీరామ్ కుమార్, కుమార్,గంగ రాజు, గొర్లె అనిల్, బొబ్బ శేఖర్, గురుకు ధర్మ, రవికుమార్, రామరాజు, రాజన్న దొర,ఇబ్రహీం, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

### ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో 09.02.2026 నుంచి 13.02.2026 వరకు నిర్వహించనున్న ఏపీపీఎస్సీ రాత పరీక్షల (ఓఎంఆర్ ఆధారిత ఆబ్జెక్టివ్ విధానం) సజావు నిర్వహణకు సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి శనివారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు జిల్లా రెవెన్యూ అధికారిని సమన్వయ అధికారిగా వ్యవహరిస్తున్న డి.ఆర్.ఓ. టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, ఏపీపీఎస్సీ ద్వారా జారీ చేసిన నాలుగు నియామక నోటిఫికేషన్లకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో తీసుకోవాల్సిన చర్యలపై పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ప్రశ్నపత్రాలు-ఓఎంఆర్ షీట్ల రవాణా భద్రత, 144 సెక్షన్ అమలు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో బస్సుల ఏర్పాటు, కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితర అంశాలపై శాఖల వారీగా విధులు, బాధ్యతలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ నియామక నోటిఫికేషన్లకు సంబంధించి ఫిబ్రవరి 9 నుంచి 13, 2026 వరకు జరిగే మెయిన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో భద్రత, మౌలిక వసతులు, పరీక్ష నిర్వహణ సిబ్బంది, వైద్య సదుపాయాలు సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**రోజువారీగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వివరాలు**

09.02.2026 (సోమవారం) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ & అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, తానేదార్ పరీక్షలు -1,72,300 మంది, 10.02.2026 (మంగళవారం) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ & అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, తానేదార్ (పేపర్-2) -1,72,300 మంది, 11.02.2026 (బుధవారం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-3 - 20,106 మంది, 12.02.2026 (గురువారం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-3 క్వాలిఫైయింగ్ టెస్ట్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ - 22,452 మంది, 13.02.2026 (శుక్రవారం) ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (పేపర్-2 & 3 -2,346 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు.

**అభ్యర్థులకు సూచనలు:**

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్ష ప్రారంభానికి కనీసం గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, పుస్తకాలు, నోట్స్ వంటి నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు అభ్యర్థులు ఏపీపీఎస్సీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీపీ ఎస్సీ, రెవెన్యూ, పోలీసు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, పోస్టల్, రైల్వే తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



---

# దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆహారం కలుషితం

**71 మంది విద్యార్థులకు అస్వస్థత - బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి - సత్వర వైద్యసేవలు చేపట్టాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు**

**విద్యార్థుల అస్వస్థతకు కారకులపై చర్యలు చేపట్టాలి - ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి**



**రంపచోడవరం/ మారేడుమిల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవశ్యకత ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తో అస్వస్థత చెందిన విద్యార్థులను శనివారం రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ పథక నిర్వహణ అధికారి బచ్చు స్మరణ రాజు తో కలిసి ఆమె వైద్య సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఇప్పటికే అస్వస్థతకు లోనై వాంతులు, జ్వరం, విరోచనాలతో బాధపడుతున్న 71 మంది విద్యార్థులకు దగ్గరుండి పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. ఉదయం వారికి పెట్టిన అల్పాహారం, మధ్యాహ్నం పెట్టిన భోజనం పై ఆరా తీసారు. ఉదయం పెట్టిన ఇడ్లీలో పెట్టిన చట్నీ, బొంబాయి చట్నీలో లోపాలు ఉన్నాయా లేక మధ్యాహ్నం పెట్టిన కూర, పప్పు క్యాబేజీ లో లోపాలు ఉన్నాయా అనేది తేలాల్సి ఉంది. ఇటీవల ఉండగా అస్వస్థతకు లోనైన విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అవసరం అయితే విద్యార్థులు ను ఉన్నత ఆసుపత్రుల్లో చికిత్స కోసం రిఫర్ చేయాలని సూచించారు. ఇది కేవలం పర్యవేక్షణ అధికార్ల లోపం కూడా ఉన్నట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకునే క్రమంలో సంబంధిత అధికారుల తాత్సారం కూడా ఇలాంటి చర్యలకు దోహద పడుతుందన్నారు. నిర్లక్ష్యానికి కారకులైన సిబ్బందిపై చర్యలు చేపట్టాలని ఉన్నతా ధికారులకు ఆదేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే, వసతిగృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో ఎలాంటి రాజీ పడ్డా చర్యలు తప్పవని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆహార కలుషితం పై శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి క్రింద కూర్చుని పాఠశాలలో పెడుతున్న ఆహార పదార్థాల వివరాలు, త్రాగునీటి పై ఆరా తీశారు. ఇదే క్రమంలో ఈ రోజు పెట్టిన ఇడ్లీ పిండి, పాలు ప్యాకెట్ లను పరిశీలించారు. వసతి గృహాల్లో ఉన్న వసతులపై ఆరా తీసి మెరుగుపరచాలని కోరారు. కాచి చల్లార్చిన మంచి నీటిని అందించాలని కోరారు. వంట సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. పాఠశాల సిబ్బంది పై మండిపడ్డారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఎంతమందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది తదితర వివరాలు అడిగారు. విద్యార్థుల విషయంలో ఎలాంటి లోపాలకు పాల్పడిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం పెట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చేస్తే సహించేది లేదని వార్నింగ్ గట్టిగా తెలిపారు. ఇంత జరుగుతున్నా ప్రధానోపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంపై మండిపడ్డారు. అలాగే ఆహార పదార్థాల తనిఖీలు మరియు త్రాగునీటిపై పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. గ్రామస్తులు మాట్లాడుతూ వసతి గృహంలో పర్యవేక్షణ సమయం ఆహారం ఇవ్వకుండా పాఠశాల సిబ్బంది వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనితో స్పందించిన ఆమె సిబ్బందితో మాట్లాడి గ్రామస్తులతో మంచిగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఉన్నా వెంటనే స్పందించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై స్పందించిన ఆమె త్వరితగతిన పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మారేడుమిల్లి ఆసుపత్రిలో అస్వస్థతకులోనైన చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అవసరం అయితే మెరుగైన వైద్య సేవలు కొరకు జిల్లా స్థాయి ఆసుపత్రులకు లేదా ప్రయివేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు.





---

### సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి నిర్మల అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశంలో ఫిబ్రవరి 12 వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని,సమ్మె పోస్టర్లను ప్రజాసంఘాల కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. వివిధ సంస్థల్లో, స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని, కార్మికులు సాధించుకున్న హక్కులని కాపాడుకోవాలని కార్మికులనుద్దేశించి పోలవరం జిల్లా రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ లేబర్ కోడ్లు రద్దు కై ఫిబ్రవరి 12 దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని యావత్తు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు,ఉద్యోగుల హక్కులను హరించే విధంగా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటిని రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి, కార్మికుల హక్కులను హరిస్తున్నదని అన్నారు. ఈ లేబర్ కోడ్‌లు అమలు జరిగితే కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. కనీసం కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు,కనీస వేతనం,ఉద్యోగ భద్రత,కార్మిక హక్కులు అడిగే స్వేచ్ఛ మొదలైనవి కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి, ఈ విధానాలవలన కార్మిక వర్గం, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక చట్టాలను రద్దుచేస్తే కార్మిక సంక్షేమం,భద్రత అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్ల వలన కనీస వేతనాల చట్టం, పీఎఫ్,ఈఎస్ఐ, గ్రాట్యుటీ, లాంటి హక్కులు హరించబడతాయి అన్నారు.సిపిఎం వామపక్ష ప్రభుత్వాలు, ఉన్న కేరళలో, లేబర్ కోడ్లు అమలు చేయమని, అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి హెచ్చరిక పంపాయని. ఇది ఉద్యోగులు కార్మికులు,కర్షకుల ప్రభుత్వం అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను అమలుచేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు,అలా చేసే ధైర్యం ఈ కూటమి ప్రభుత్వానికి ఉందా అని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే,కార్మిక హక్కులు పూర్తిగా కోల్పోతారని, కార్మికులు మనుగడ ఉండదని దేశంలో ఉన్న జాతీయ కార్మిక సంఘాలు అన్ని ఒక్కతాటిమీదికి వచ్చి ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా కేంద్రానికి కనువిప్పు కలిగేవిధంగా ఒక్క రోజు సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చిందని, దీనిలో భాగంగా కార్మికులు అందరూ ఒక్క రోజు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా తంత్ర ఉద్యమ నాయకులు బి.కిరణ్ మాట్లాడుతూ కార్మికులందరూ కార్మికుల హక్కులకై సంఘటితంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఏదైనా తమ పోరాటం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింత రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శాంతి రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె రాజీ, సిఐటియు మండల కన్వీనర్ తీగల శ్రీనివాస్ సిఐటి జిల్లా నాయకులు ఈతపల్లి సిరిపాల్ రెడ్డి, బట్ల లచ్చిరెడ్డి, ఎం వెంకట రామలక్ష్మి, ఎస్ మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా ఎడిషన్

ఆదివారం, 08 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ

## హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా




**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం పట్టణంలో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందితే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా తీరని నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడం వల్ల కలిగే నష్టం పూడ్చలేనిదన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, అదే విధంగా కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, ముఖ్యంగా యువత వేగ నియంత్రణ పాటించాలని కోరారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఏఎస్ఎల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సందీప్ రెడ్డి, డాక్టర్ అనూషా సామాజిక బాధ్యతతో స్పందించి 40 రోడ్ సైన్ బోర్డులను పోలీస్ శాఖకు అందజేశారు. వారి సేవలను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సీఐ శేఖర్ బాబు, రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్బీ సీఐ పుల్లారావు, కొత్తపేట ఎస్సై సురేంద్ర కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, ఏఎస్ఎల్ హాస్పిటల్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న

# ఎమ్మెల్యే సత్యానందరావుకు స్థానిక ప్రజలు ప్రశంసలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అభివృద్ధి పనులు వేగవంతం ఎమ్మెల్యే బండారు కృషి అభినందనీయం కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తపేట నియోజకవర్గ కూటమి నాయకులు తెలియజేశారు. నేడు ఒక్క ఆలమూరు మండలంలలోనే మూడు కోట్ల 80 లక్షల పైగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆదేశానుసారం నియోజవర్గ నాలుగు మండలాలలో ప్రజా దర్బారును నిర్వహించి ప్రజల సమస్యలను



పరిష్కరిస్తూ నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావును స్థానిక ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాస్ రావు ఒంటిపల్లి సతీష్ ముద్రగడ పణి సలాది నాగేశ్వరరావు ఈదల సత్తిబాబు మెర్ల గోపాలం దండంకి రామారావు రామానుజుల శేషగిరిరావు ఈదల సత్యనారాయణ చౌదరి (నల్ల బాబు) కొత్తపల్లి దుర్గారావు బల్ల హరి కొత్తపల్లి కృష్ణ బండారు సూరిబాబు ఒక్కపట్ల లక్ష్మణరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

### రహదారిలో గుంతలను పూడ్చి

# అధికారుల తీరుపై వినూత్న నిరసన

**సొంత ఖర్చుతో ప్రమాదకర గుంతను పూడ్చిన యాట్ల**
**గతంలో సైతం గుంతలు పూడ్చండి, ప్రాణాలను కాపాడండి నినాదంతో నిరసన**
**పలువురు వాహనదారుల అభినందనలు**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రహదారిలో ఏర్పడిన గుంతల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వినూత్నంగా సొంత ఖర్చుతో గుంతలను పూడ్చి రామచంద్రపురం నియోజకవర్గ ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు నిరసన చేపట్టారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం ఆర్టోస్ ఫ్యాక్టరీ దగ్గరలో వంతెన వద్ద పెద్ద గుంత ఏర్పడింది. దాదాపు సంవత్సరం కాలంలో చిన్న గుంత గా మొదలై నేటికి పెద్ద గుంతగా మారడంతో ప్రమాదాల నిలయంగా ఏర్పడింది. నిత్యం వేలాదిమంది వాహనదారులు ప్రయాణం చేసే రహదారి లో ఆ గుంత ప్రమాదకరమైనప్పటికీ ఆర్.అండ్.బీ అధికారులు సైతం స్పందించక పోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరిని అద్దం పడుతుందని ఎంబీసి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటి పడితే ఆ గుంత కనపడక పోవడం వలన, వాహనదారులు వేగంగా వచ్చి కనపడక గుంతలో పడితే కాలు, చేతులు విరగడమే కాకుండా ప్రాణాలు పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సొంత ఖర్చుతో, తానే స్వయంగా సిమెంట్, కంకర, ఇసుక కలిపిన మెటీరియల్ వేసి ఆ గుంత ను స్వయంగా పూడ్చి పెట్టారు. ఈ సందర్భంగా రహదారిలో ప్రయాణించే వాహనదారులు ఆయనను అభినందలు తెలిపారు. గతంలో సైతం ద్రాక్షారామ నుండి రామచంద్రపురం రోడ్డు పూర్తిగా పాడైనపుడు గుంతలు పూడ్చండి, ప్రజలు ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో ప్రభుత్వానికి తెలిసేవిధంగా చాలా సార్లు నిరసనలు చేసి రోడ్డు వేసే వరకు తన ప్రయత్నం సాగిస్తూ సాధించానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నిరసన సేవలో ఆయన వెంట బొమ్మిడి రామ తారకం, పందిరి అజయ్ బాబు లు ఉన్నారు.

### వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# ఉచిత అన్నదానానికి కొత్త ఊతం

**ట్రాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



అమలాపురం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉచిత అన్నదాన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ట్రాలీని స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ట్రాలీ సేవలను ప్రారంభించి మాట్లాడారు. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అన్నదాన శాలలో ఆహారం పంపిణీ మరింత సక్రమంగా, వేగంగా జరిగేందుకు ఈ ట్రాలీ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే పేదలు, వృద్ధులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నదానం అందించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అన్నదానం మహత్తర సేవగా పేర్కొన్న ఆయన, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు చేస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ట్రాలీ ప్రారంభంతో ఉచిత భోజన శాలలో సేవలు మరింత సమర్థవంతంగా సాగనున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

### అమలాపురంలో ప్లాస్మా టెక్నాలజీ

# చెత్త ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణం వేగవంతం



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

నల్ల వంతెన దిగువున ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్తాచెదారాల ప్రాసెసింగ్ కోసం చేపట్టిన ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణం సంతృప్తికరమైన వేగంతో ముందుకు సాగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక డంపింగ్ యార్డ్‌లో నిర్మాణంలో ఉన్న ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తయ్యాక చెత్త నిర్వహణలో ఆధునికమైన, పర్యావరణహిత పరిష్కారం అందుబాటులోకి వస్తుందన్నారు. దీని ద్వారా పట్టణ శుభ్రత మెరుగుపడడంతో పాటు కాలుష్య నియంత్రణకు మరింత అవకాశాలు కలుగుతాయన్నారు. రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ ప్లాంట్ ద్వారా రోజుకు పది టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నట్లు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల చెత్తను స్థానిక సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ప్రక్రియలో చెత్తను అధిక ఉష్ణోగ్రతల వద్ద ప్లాస్మా ఆర్క్ ద్వారా విచ్ఛిన్నం చేసి, హానికర వ్యర్థాలను తగ్గించడంతో పాటు డంపింగ్ యార్డ్ అవసరాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా మున్సిపల్ సాలిడ్ వేస్ట్‌తో పాటు పరిశ్రమల వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొత్త మాధవి, మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాయవరం పోలీస్ స్టేషన్‌ను

# సందర్శించిన ఈస్ట్ జోన్ డీఎస్పీ

**పలు సూచనలు చేసిన డీఎస్పీ శ్రీ విద్య**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలాగాలని ఈస్ట్ జోన్ డీఎస్పీ శ్రీవిద్య పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల పోలీస్ స్టేషన్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఎస్సై సురేష్ బాబు కు పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీవిద్య మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలగాలని సూచించారు. అనంతరం ఎస్సై సురేష్ బాబు తో కలిసి రాయవరం శివారు వెదురుపాక సావరం గ్రామ రహదారి లో గల భవాని గ్రాండ్ ఫైర్ వర్క్స్ తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని హెచ్చరించారు. తదుపరి మండలంలోని సోమేశ్వరం గ్రామంలో గల శివాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. రాబోయే శివరాత్రి పర్వదిన వేడుకలలో భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట ఎస్సై సురేష్ బాబు, తదితర పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ తోటకు

# పలువురు పరామర్శలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. దీంతో మండపేట వైసిపి నాయకులు పలువురు ఆయన్ని పరామర్శించారు. రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెం లోని వారి స్వగృహంలో ఆయన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత తోట సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి లు రెడ్డి రాధాకృష్ణ, కర్రి పాపారాయుడు, సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధర్, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, సాధానాల శివ భగవాన్,యారమాటి వెంకన్న బాబు, సయ్యద్ రబ్బానీ, పలివేల సుధాకర్,షేక్ సర్కార్,కోళ్ల శ్రీనివాస్, టపా పులేశ్వరరావు, సూరంపూడి సత్య ప్రసాద్,గణపతి, కొనాల చంద్ర బోస్, ఎం గణపతి తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌వోలు, పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వయస్సు నిండకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని సందర్భాల్లో జరిమానాలు విధించడంతో పాటు, హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అతి వేగంగా వాహనాలు నడిపిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. కేవలం జరిమానాలు విధించడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రాధాన్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

### ఎమ్మెల్సీ పిఎసి సభ్యులు తోట త్రిమూర్తులుని

# పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు తోట త్రిమూర్తులు అన్నయ్య తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఈరోజు తోట త్రిమూర్తులు వారి నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, రాజోలు నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ జడ్పిటిసి కురుపూడి భవాని రాంబాబు పార్టీ నాయకులు కాండ్రీకుల దుర్గ ప్రసాదు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి అక్షయ సేవాసంస్థ సహాయం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామానికి చెందిన గంటా సువర్ణమ్మకి షుగర్ ఎక్కువయ్యి అరికాలు తీసేసారని ఈమె భర్త వెంకటరమణకి యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగిపోయిందిఅని మూడు నెలల నుంచిఅనారోగ్యం తొ మంచం మీద ఉంటున్నారని వాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి10000. కే.పావని 1000 రూపాయల కచని చిన్న 1000 రూపాయలు కొల్లు వెంకటలక్ష్మి 500 రూపాయలు మొత్తం 12500 రూపాయలు సంస్థ సభ్యుల చేతులు మీదుగా వెంకటరమణ వాళ్ళ అమ్మాయికి ఇవ్వడం జరిగింది అని తెలియజేసారు. దీనికి సహకరించిన సంస్థ సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేసారు.

# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**కపిలేశ్వరపురం సి.హెచ్.సిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ**



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం కపిలేశ్వరపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం లో శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నిధులు రూ.1.20 కొట్లతో సి.హెచ్.సి లో నూతనంగా నిర్మించిన ఎక్స్ రే రూమ్, వెయిటింగ్ హాల్, వైద్యుల విశ్రాంతి గది, కార్ షెడ్ లను ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య విషయంలో ఎటువంటి అసౌకర్యం కలవకుండా మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాక శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, నెక్కంటి రాంజీ, పువ్వుల చిట్టిబాబు, నామాల శ్రీనివాస్, కొప్పిశెట్టి వాసు, కూటమి నాయకులు, కార్యకర్తలు, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సుడిగాలి పర్యటన

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఎస్.జగ్గంపేట పంచాయతీ శివారు వాడ్రేవు వెంకటాపురం, నెల్లిపూడి పంచాయతీ శివారు తిరుపతి అగ్రహారం, కత్తిపూడి గ్రామాల్లో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభాలు, శంఖుస్థాపనల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విరివిగా పాల్గొన్నారు. జల్ జీవన్ మిషన్ కింద భారత ప్రభుత్వ జల్ శక్తి మంత్రిత్వ శాఖ 2019లో ప్రారంభించిన ప్రతి ఇంటికి తాగు నీరు (హర్ ఘర్ జల్) పథకంలో ఎస్.జగ్గంపేట పంచాయతీలోని వాడ్రేవు వెంకటాపురంలో కేంద్రం నిధులు రూ.28.30 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును, ఇంటింటికీ కుళాయిల పథకం కుళాయిలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ప్రతీ గ్రామీణ ఇంటికీ తలసరి రోజుకు క్రమం తప్పకుండా 55 లీటర్ల కుళాయి నీటిని అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం - పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రక్షిత తాగునీటి పథకం ఆధ్వర్యంలో 20,000 లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఈ వాటర్ ట్యాంకుకు, కుళాయిలకు టెంకాయలను కొట్టి, రిబ్బన్ కత్తిరించి తాగు నీటి పథకాన్ని



గ్రామ ప్రజలకు ఆమె అంకితం ఇచ్చారు. అలాగే నెల్లిపూడి పంచాయతీ శివారు తిరుపతి అగ్రహారంలోని మెట్టపై ఉన్న బెండపూడి వెంకన్న దేవాలయం నుంచి కొండ దిగువ వరకూ 230 మీటర్ల పొడవునా ఉపాధి హామీ పథకం నిధులు రూ. 12 లక్షలతో నిర్మించనున్న కాంక్రీట్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. కొబ్బరి కాయ కొట్టి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి కాంక్రీట్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. దీనికి ముందు ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసి, వెంకన్నను దర్శించుకున్న పురుష, మహిళా భక్తులకు స్వామి వారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నెల్లిపూడి తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆలయంలోనికి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను దేవాలయం తరపున శాలువాతో ఘనంగా సత్కరించి, చీరను బహూకరించారు. కత్తిపూడిలో ఇసరపు దుర్గా నరేష్ ఇంటి నుంచి గరగా వెంకన్న ఇంటి వరకు ఉపాధి హామీ పథకం నిధులు రూ. 30 లక్షలతో నిర్మించిన కాంక్రీట్ సిమెంట్ రోడ్డును శాసన సభ్యురాలు సత్యప్రభ ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే స్థానిక రైతు భరోసా కేంద్రం నుంచి వెంకన్నదొర చెరువు వరకూ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న కాంక్రీట్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె కొబ్బరికాయను కొట్టి శంకుస్థాపన చేసారు. శంఖవరం, కాకినాడలకు వెళ్ళే రెండు రోడ్లలోని స్మశాన వాటికల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులను మంజూరు చేయించాలని కత్తిపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు కంచిబోయిన శ్రీనివాస్ నేతృత్వంలో ఎమ్మెల్యేకు వినతిపత్రాలు సమర్పించారు. దానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సుముఖతను వ్యక్తం చేశారు. ఇక్కడ కూడా స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శిరస్సుకు పూల కిరీటాన్ని, మెడకు గజమాలను అలంకరించి, శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. ఇన్ని కార్యక్రమాల హడావిడి మధ్యలో కూడా పనిలో పనిగా వాడ్రేవు వెంకటాపురం పర్యటన తర్వాత శంఖవరంలో ఒకని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నయ్య పర్వత సుభాష్ ఇటీవల కాలంలో తన హృద్రోగ సంబంధ వ్యాధి నివారణకు శస్త్రచికిత్సను చేయించుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలనూ ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు. ఈ మూడు గ్రామాల కార్యక్రమాల్లోనూ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అరబిందో ఫార్మా లిమిటెడ్ సేవలు అభినందనీయం

### కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో కాజులూరు మండలంలో సుమారు కోటి రూపాయల నిధులతో ఉప్పు మిల్లి - దుగ్గుదూరు గ్రామాల మధ్య నిర్మించిన సిసి రోడ్డు రహదారిని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, లైఫియస్ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మెడిశెట్టి రామకృష్ణలు ప్రారంభించారు. కిలోమీటరు మేర సిఎస్ఆర్



నిధులతో నిర్మించిన సీసీ రహదారిని ఇరువురు సంయుక్తంగా ప్రారంభించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు అరబిందో ఫార్మల్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి, డైరెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆదేశాల మేరకు, అరబిందో ఫార్మా లిమిటెడ్ సంస్థ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిర్మించారు. ఈ రహదారి ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు 10 గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం మరియు ఉపాధి రంగాలకు విశేషమైన మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. అరబిందో ప్రతినిధి మెడిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉండటం తమకెంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు మరింతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీసీ రహదారి నిర్మాణంతో తమ రవాణా సమస్యలు పరిష్కారమయ్యాయంటూ స్థానిక ప్రజలు మంత్రి సుభాష్ కు, అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షులు చావ్వాకుల నారాయణమూర్తి, బొండా వెంకన్న, నియోజకవర్గ బీజేపీ నాయకులు దూడల శంకర్ నారాయణ, స్థానిక సర్పంచ్‌లు పి.వెంకటలక్ష్మి, జ్యోతికుమార్, మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బొక్కా రాజు, టీడీపీ నాయకులు మేడిశెట్టి పెద్ద, కురుపూడి కొండ, బీసీ సెల్ కన్వీనర్ సూరిబాబు, దుర్గారావు, నీటి సంఘం అధ్యక్షులు పేపకాయల బాబ్జి, సొసైటీ చైర్మన్‌లు తనిబాబు, పితాని సతీష్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానంతో రాష్ట్రాభివృద్ధి

### రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనుభవం, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానం రాష్ట్రాన్ని మరింత ఉన్నత స్థాయికి చేరుస్తుందని రామచంద్రపురం కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో రు 7లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు కూటమి పార్టీ సీనియర్ వాసంశెట్టి సత్యం అధికారులు,



నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి, జనసేన అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, బీజేపీ ఇంచార్జ్ దూడల శంకర్ నారాయణ, దుగ్గుదురు సొసైటీ చైర్మన్ యాళ్ల తనిబాబు, కాజులూరు డీసీ కృష్ణ చైతన్య, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, దుర్గారావు, శ్రీకాంత్, కురుపూడి కొండ, మేడిశెట్టి పెద్ద, మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బొక్కా రాజు,మేడిశెట్టి వీరబాబు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో సందేహాలకు జవాబు చెప్పాలి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ సెక్రటరీ బుల్లెట్ వాసు

**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని కలిపి కోట్లాది మంది హిందూ భక్తుల విశ్వాసాన్ని దెబ్బ తీసిన నాటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఖరి ముమ్మాటికీ తప్పేనని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ సెక్రటరీ బుల్లెట్ వాసు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దుర్మార్గాన్ని మునుపటి పార్టీల ఆధ్వర్యంలోని పరిపాలనల్లో తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఎప్పుడూ రాష్ట్ర ప్రజలు చవి చూడలేదని ఆయన దుయ్యబట్టారు. కాకినాడ జిల్లా తునిలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుల్లెట్ వాసు నేతృత్వంలో పాత్రికేయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోని పలు లోపాలపైన, ప్రధానంగా తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీపైన ఈ సమావేశంలో బుల్లెట్ వాసు నిప్పులు చెరిగారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... టీటీడీలో గతంలో లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో జరిగిన సమగ్ర దర్యాప్తు వాస్తవాలను ప్రజలకు తెలపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. సిట్ పై నమ్మకం లేదంటూ వైసీపీ ఈ విషయంపై సుప్రీం కోర్టును ఆశ్రయించగా, సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా పర్యవేక్షిస్తూ సీబీఐకి అప్పగించింది. విచారణ అనంతరం వైసీపీకి క్లీన్ చిట్ ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని వాసు



ఖండించారు. నెయ్యి వాసన, రంగుని పోలిన రసాయనాలను వాడి పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కలుషితం చేసి పైపెచ్చు వైసీపీ సంబరాలు చేసుకోవడం దురదృష్టకరమని వాసు దుమ్మెత్తి పోశారు. కల్తీ నెయ్యి కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కోట్ల మంది శ్రీవారి భక్తుల మనోభావాల్ని దెబ్బతీసిన కల్తీ నెయ్యి కుంభకోణంలో సిట్ జరిపిన దర్యాప్తుపై అనేక ప్రశ్నలు తలెత్తు తున్నాయి. భక్తుల మనోభావాలను గాయపరిచిన ఆ కుంభకోణానికి అప్పటి టీటీడీ పాలక మండలి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి పీఏగా పని చేసిన చిన్నప్పన్నతో పాటు కొంత మంది కింది స్థాయి టీటీడీ అధికారులు, కల్తీ నెయ్యి సరఫరా చేసిన డెయిరీల యజమానులను సిట్ బాధ్యులుగా పేర్కొంది. అయితే ఈ మొత్తం వ్యవహారం వెనకు ఉన్న అసలు సూత్రధారులు, అంతిమ లబ్ధిదారులు ఎవరో సిట్ గుర్తించ లేదని, దర్యాప్తు అసంపూర్తిగా ముగించిందని ప్రజల్లో వ్యక్తం అవుతున్న సందేహాల ప్రజావాణిని బుల్లెట్ వాసు ఈ సమావేశంలో బహిర్గతం చేసారు. అసలు చిన్నప్పన్న వెనుక ఉండి చక్రం తిప్పిన పెద్దప్ప ఎవరు? అని వాసు ధర్మ సందేహం వ్యక్తం చేశారు. నకిలీ నెయ్యి కుంభకోణంలో 'పెద్దప్ప' పాత్ర పై సిట్ లోతుగా దృష్టి సారించక పోవడం విస్మయం కలిగిస్తోంది. నకిలీ నెయ్యి కుంభకోణంలో చిన్నప్పన్న కేవలం ఒక పావు మాత్రమేనని ఎవరికైనా స్పష్టంగా తెలుస్తుంది. మరి సిట్‌కు ఆ విషయం తెలియదా అన్నదే ప్రస్తుతమున్న ప్రశ్న. సిట్ దర్యాప్తు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయని, వీటికి ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ సెక్రటరీ బుల్లెట్ వాసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పలివెల లోవరాజు, తుని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అద్దేపల్లి బాలాజీ, కోటనందూరు మండలం అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాస్, తొండంగి మండలం ప్రధాన కార్యదర్శి గడ్డం నాగబాబు, తుని మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బొప్పన రాంబాబు, షేక్ రబ్బాని, జనసేన నాయకులు దండెం రామకృష్ణ, బోనం చినబాబు, అంకంరెడ్డి రాజా శేషు, పెద్ద కాపు శివ, కనిగిరి ప్రకాష్, జన సైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనార్ధన స్వామి,అగస్తేశ్వరస్వామి వార్ల ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట రథంగుడిలో వేంచేసి ఉన్న జనార్ధన స్వామి, అగస్తేశ్వరస్వామి ఆలయాలకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది.జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ గా పిల్లి గంగరాజు,అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా చుండ్రు అగస్తిరాజు లను నియమించారు.18 మంది డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు.ఆలయాల అభివృద్ధికి నూతన కార్యవర్గం నిరంతర కృషి చేయాలని కూటమి నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి,వంక సాయి కుమార్ బాబు లు అన్నారు. అనంతరం ఈవో కామేశ్వరరావు ఆలయ ఆస్తులు పరిరక్షిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు పూలమాలలు వేసి సత్కరించారు. జనార్ధన స్వామి ఆలయ డైరెక్టర్ లుగా దుగ్గిరాల సోమశేఖర్, గొడవర్తి రామచంద్రరావు, ఉండవల్లి సత్యనారాయణ, నాగారపు అచ్యుత రామ కుమారి, గెడ్డపు కిరణ్ కుమార్, బాలాంతరపు ప్రవీణ, గుత్తుల లక్ష్మీ తులసి, మేతర కనకమహాలక్ష్మి,అర్చకులుగా ఖండవల్లి గోపాల కృష్ణమాచార్యులు. అగస్తేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ లుగా కుక్కల శ్రీనివాస్, మామిడాల మనో కృష్ణ, శివకోటి సోమశేఖర్, అవసరాల కృష్ణవేణి, బందరు అనూష, కోడూరి వెంకటరమణ, ఉండుర్తి వెంకటలక్ష్మి, దొంతంశెట్టి మల్లేశ్వరరావు, అర్చకులుగా అయినవల్లి సూర్య సుబ్రహ్మణ్య శర్మలు ప్రమాణస్వీకారం చేశారు.

# డ్రెడ్జింగ్ బోట్లు సీజ్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రూరల్ మండలం, కాతేరు గ్రామ పరిధిలో గల డిసిల్టేషన్ ఇసుక రీచ్ వద్ద జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో గనులు శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి శనివారం సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల సందర్భంగా కాతేరు డిసిల్టేషన్ ఇసుక రీచ్ ఒడ్డున మూడు డ్రెడ్జింగ్ బోట్లు అలాగే వాటి సమీపంలో రెండు ఇసుక గుట్టలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. డ్రెడ్జింగ్ బోట్లలో ఇసుక ఆనవాళ్లు లభించడంతో, అవి గోదావరి నదిలో నియమ విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలలో పాల్గొన్నట్లు అధికారులు నిర్ధారించారు. నియమాలను ఉల్లంఘిస్తూ డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక త్రవ్వకాలకు పాల్పడినట్లు నిర్ధారించిన మూడు డ్రెడ్జింగ్ బోట్లను సీజ్ చేసి, వాటిపై కేసు నమోదు చేయుటకు సంబంధిత శాఖ అయిన ఇరిగేషన్ శాఖ అధికారులకు అప్పగించడం జరిగింది. అదేవిధంగా డ్రెడ్జింగ్ బోట్ల సమీపంలో ఉన్న ఇసుక గుట్టలను కొలతలు వేసి, అవి సుమారు 642 టన్నుల పరిమాణంలో ఉన్నట్లు నిర్ధారించి, సదరు ఇసుక గుట్టలను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకునే వరకు స్థానిక రెవెన్యూ అధికారుల సంరక్షణకు అప్పగించారు. భవిష్యత్తులో కాతేరు డిసిల్టేషన్ ఇసుక రీచ్‌లో నియమ విరుద్ధంగా డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులను అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి.విఘ్నేశ్వరుడు, గనులు మరియు భూగర్భ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి కార్యక్రమంలో హర్ష కుమార్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ఉపాధి హామీ పథక శ్రామికులలతో మాజీ పార్లమెంటరీ సభ్యుడు జి.వి.హర్ష కుమార్ సభను ఏర్పాటు చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంగా ఉన్న పేరును వీబీ-జీ రామ్ జీగా ప్రస్తుత ప్రభుత్వం మార్చిందని మహాత్ముని పేరును తీసివేయడం ఆయనను అవమానించడమేనని అన్నారు.ఉపాధి శ్రామికులకు గతంలో 100 శాతం డబ్బులు కేంద్ర ప్రభుత్వమే చెల్లించేదని కానీ ప్రస్తుతం మాత్రం 60 శాతం కేంద్రం చెల్లిస్తే,మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చెల్లించని పక్షంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇవ్వబోదని తద్వారా ఈ ఉపాధి పనినే లేకుండా భాజపా ప్రభుత్వం చేయాలనుకుంటుందని అన్నారు. ఈ పని లేకుండా చేసి ప్రజలను కూలి పనులకు పంపించే విధంగా ప్రస్తుత ప్రభుత్వం చేయనుందని అన్నారు. కాబట్టి ఉపాధి కూలీలందరూ ఈ విషయాన్ని తెలుసుకుని ప్రశ్నించాలన్నారు. ఉపాధి శ్రామికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు."సభకు విచ్చేసిన సుమారు 250 మంది ఉపాధి కూలీలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జి.వి.హర్ష కుమార్ తనయుడు జి.వి.శ్రీరాజ్,సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.మరియు సీతానగరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిర్ల వెంకటేశ్వరరావు, తాళ్లూరి విజయ్ కుమార్,నక్క విజయ్ కుమార్,జి.వి. రత్నం,మోర్తా అబ్బులు,దుళ్ళ సూరిబాబు,రంగా శ్రీను,ఎర్ర రామకృష్ణ,కొండ శ్రీను,మట్ట రాము,ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఆలయాల అభివృద్ధికి ఏడు లక్షలు విరాళం ఇచ్చిన కంబాల శ్రీనివాసరావు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలో పలు ఆలయాల అభివృద్ధికీ విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శనివారం విరాళాలు అందించారు. మండలంలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించారు. తొలిత ఆయనకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికీ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో వివిధ ఆలయాలకు ప్రకటించిన విరాళాలను అందజేశారు. సింగవరం దుర్గమ్మ కాలనీలోని కోదండ రామాలయానికి లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందించారు.



అలాగే మండలంలోని లంకూరులోని ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం రేకుల షెడ్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. అలాగే లంకూరు ఏటిగట్టు పై యాదవులు నిర్మిస్తున్న శ్రీకృష్ణుడు ఆలయ నిర్మాణనికి లక్ష రూపాయలు విరాళం అందించారు. సీతానగరం మార్కెట్ యార్డ్ లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. రఘుదేవపురం ఆంజనేయ స్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం అందించారు. అలాగే లంకాలమ్మ ఆలయానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. రవీంద్రనాద్ కాలనీ రామాలయనికీ లక్ష రూపాయలు విరాళం అందించారు. అలాగే క్యాన్సర్ తో బాధపడుతున్న సింగవరం కాలనీకీ చెందిన పురంశెట్టి సత్యనారాయణకి వైద్య ఖర్చులకు 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా, పెందుర్తి దేవదాసు, పెందుర్తి అచ్యుత రామారావు, ఘంటా శ్రీను, కొండ్రపు ముత్యాలు, కాండ్ర వీరన్న, మట్టా శ్రీనివాసరావు, చీపురుపల్లి చిన్న అచ్చారావు, సంఘన చిన్నపోసియా, కొచ్చర్ల సత్యనారాయణ, మట్టా వసంతరావు, మట్టా నాగేశ్వరరావు, పువ్వాడ కృష్ణ, మట్టా భూలోకం శ్రీను, మట్టా త్రిమూర్తులు, రామసేన సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయులు పూర్తి స్థాయి టీచర్లే

### సుప్రీంకోర్టు తీర్పు పట్ల సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల హర్షం

### భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం - సమావేశంలో సంఘ నాయకులు వెల్లడి

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సర్వ శిక్ష అభియాన్ పార్ట్ టైం కాంట్రాక్ట్ టీచర్లు పూర్తిస్థాయి ఉపాధ్యాయులే అంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పట్ల సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక



సమావేశంలో రాజమండ్రి నగరానికి సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు .తమ సమస్యలను గత 14 సంవత్సరాలుగా పరిష్కరించడానికి తమకు మార్గదర్శిగా ఉన్న స్వర్ణాంధ్ర నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తో కలిసి మిఠాయిలు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకోవడానికి పోరాటాలతో పాటు కోర్టులు దోహదపడ్డాయి అన్నారు. సర్వ శిక్ష అభియాన్ సమస్యలపై తమ విజ్ఞప్తి మేరకు నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అసెంబ్లీలో చర్చ లేవనెత్తడం శుభపరిణామని రాంబాబు గుర్తు చేస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో గత 15 ,20 సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సర్వశిక్ష అభియాన్ ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదిక మీద గుర్తించాలని జీతాలు పెంచి ఉద్యోగికి వర్తించే అన్ని సదుపాయాలు కల్పించాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జ్యోతి, రేణుక , దుర్గాప్రసాద్,మిరపరాజు, శ్రీమాన్, నాగరాజు, దేవి , కనక లక్ష్మి దుర్గా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలుగా తమకు మద్దతుగా ఉన్న స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబుకి ఉపాధ్యాయులందరూ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే జిల్లాస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని సంఘ నాయకులు తెలిపారు.

# బొబ్బిలంక హైస్కూల్లో బాల్యవివాహాలపై న్యాయ అవగాహన కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత న్యాయ న్యాయ సహాయంపై తూర్పుగోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జక్కంశెట్టి మహేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు బాల్య వివాహ చట్టం పైన, ఉచిత న్యాయ సహాయం పొందే విధానంపై అవగాహన కల్పించడం జరిగింది, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు గమిని ఉదయ్ కుమార్, నూలు విలియం చెర్రీ బాలికలకు వారు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ, ప్యారా లీగల్ వాలంటీర్లు వసంత రాయుడు, పి.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 2024-26 ఏపీ పర్యాటక రంగంలో స్వర్ణయుగం

- 20 నెలల్లో రూ.30,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు - 1.22 లక్షల ఉద్యోగాలు సృష్టించాం -"ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉద్యోగం" కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సీఎం చంద్రబాబు సూచనలతో "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" నినాదంతో అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా ఏపీ
- అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి, హేవలాక్ వంతెన ఆధునికీకరణ : మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం 2024-26 మధ్యకాలంలో ఒక అపూర్వమైన స్వర్ణ యుగాన్ని ఆవిష్కరించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందులదుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు సూచనలతో "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.2047కి వికసిత్ భారత్ గా దేశాన్ని చేయాలని ప్రధాని మోదీ ఆలోచన అయితే, 2047నాటికి ఏపిని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన అని తెలిపారు. నాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీని అభివృద్ధి చేసి నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేయడం గొప్ప విషయమన్నారు.

**ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పర్యాటక శాఖ**

సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థిక వృద్ధికి వెన్నెముకగా మారుస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. 2019-24 మధ్య గత ప్రభుత్వం కుదేలు చేసిన పర్యాటక రంగాన్ని ప్రస్తుతం పట్టాలెక్కిస్తున్నామని, నూతన పర్యాటక పాలసీ (2024-29) ద్వారా పారిశ్రామిక హోదా కల్పించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో, సీఐఐ సదస్సులో వేలాది మంది ఇన్వెస్టర్లు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. దీనివల్ల 117 ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని, కేవలం 20 నెలల్లో రూ. 30,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని స్పష్టం చేశారు. హయత్, తాజ్, మారియట్, మేఫేర్ వంటి స్టార్ హోటళ్లు రాష్ట్రంలో నిర్మాణాలకు ముందుకు వచ్చాయన్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో పెట్టుబడులు రాలేదన్నారు.పర్యాటక రంగంపై కూటమి ప్రభుత్వ శ్రద్ధకు ఇవి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టి, కళలు, భాష, పర్యాటక రంగంపై పట్ల ఆయనకు ఉన్న శ్రద్ధ, ఆయనకు సహకారం అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. పర్యాటక రంగం ద్వారా ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందులో ప్రధాన పాత్ర పర్యాటక రంగానిదే అన్నారు. చిన్న పెట్టుబడితో పదుల సంఖ్యలో ఉపాధి కల్పించే రంగం పర్యాటక రంగం అన్నారు. భవిష్యత్ అంతా టూరిజందే అన్న మంత్రి దుర్గేష్ ప్రస్తుతం తాము రైట్ ట్రాక్ లో ఉన్నామన్నారు.

**నిధులు, ప్రాజెక్టుల వెల్లువ**

రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా కేంద్ర ప్రభుత్వం నుండి 8 పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి రూ.428 కోట్ల గ్రాంట్‌ను సాధించామని మంత్రి దుర్గేష్ వివరించారు.శాస్కి ద్వారా అఖండ గోదావరికి రూ.94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, బొర్రా గుహల అభివృద్ధికి రూ.29.88 కోట్లు, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ స్కీమ్ ల ద్వారా అహోబిలం అభివృద్ధికి రూ.25 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ వారసత్వ కేంద్రాల అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రసాద్ ద్వారా అన్నవరం దేవస్థానంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.25.32 కోట్లు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి, హేవలాక్ వంతెన ఆధునికీకరణ, బ్రిడ్జిలంకలో సాహక క్రీడలు, కడియం నర్సరీలో ఎక్స్ పీరియన్స్



సెంటర్, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం అభివృద్ధి, శెట్టిపేటలో బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం, అరకు, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతి మరియు గండికోట వంటి 7 యాంకర్ హబ్‌లు, రాష్ట్రంలో 2 బుద్దిస్ట్, 10 టెంపుల్, 5 బీచ్, 4 రివర్ క్రూయిజ్, 3 ఎకో, 2 సీ క్రూయిజ్, సీప్లేన్ టూరిజం సర్క్యూట్ లు తదితర 25కి పైగా థీమాటిక్ సర్క్యూట్లు, మరియు 90కి పైగా ప్రదేశాలలో అడ్వెంచర్ టూరిజంకు అనుమతులు లభించాయని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.కేరళ తరహాలో రాజమండ్రి, విజయవాడ సహా 8 ప్రాంతాల్లో హౌస్ బోట్లు, విశాఖ-చెన్నై- పుదచ్చేరికి కార్డెలియా క్రూయిజ్ సేవలు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. సీప్లేన్ కు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఇస్తామని కేంద్రం తెలిపిందన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ తదితర ప్రాంతాల్లో నది లో కూడా క్రూయిజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీ క్రూయిజ్, హెలీ టూరిజం, కారవాన్ టూరిజం, టెంట్ సిటీలు మరియు హౌస్‌బోట్ సేవలను విస్తరిం చామన్నారు. 1,855 హోమ్‌స్టేలను అగ్రిగేటర్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానించామని, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాలో ఉన్న మండువా లోగిళ్లను దీని కింద అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా ఈ తరహా విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. పర్యాటక శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేవాళ్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా రూ.115 కోట్ల వ్యయంతో 15 హరిత హోటళ్లను ఆధునీకరించి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామన్నారు. ఈ సందర్భంగా విశాఖలోని యాత్రినివాస్ ను ఉదహరించారు. అరకు కాఫీ తరహాలో 'అరకు కౌని' (చిరుధాన్యాల తాలీ)ని పర్యాటకులకు పరిచయం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రయత్నం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన పుణ్యక్షేత్రాలను గుర్తించి టెంట్ సిటీలు ఏర్పాటు చేసి యాత్రికులకు తక్కువ ఖర్చుకే వసతి కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు.

**పెట్టుబడిదారులకు ఏపీలో అనువైన వాతావరణం**

ప్రస్తుతం 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించగా, 3 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, 12 పురోగతిలో ఉన్నాయని, 5 ప్రాజెక్టులు శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 7 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి అయ్యాయని అన్నారు.వీటన్నింటి ద్వారా 4,839 రూమ్స్ అందుబాటులోకి రానున్నాయని, ఐదేళ్లలో 50,000 రూమ్స్ లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వీటి ద్వారా పర్యాటక రంగంలో 1,22,637 ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమం చేశామన్నారు. 2025-26లో దేశవ్యాప్తంగా 11,272 రూమ్స్ ఏర్పాటైతే మూడింట ఒక వంతు హోటళ్లు ఏపీలోనే ఏర్పాటు కావడం కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. నూతన పర్యాటక పాలసీ ప్రకారం ఇన్వెస్టర్లకు క్యాపిటల్ సబ్సిడీలు, ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ మరియు స్టాంపు డ్యూటీ మినహాయింపు వంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు. దీనికి తోడు పర్యాటక భూ కేటాయింపు విధానం, కారవాన్ టూరిజం పాలసీ, హోమ్‌స్టే మరియు బ్రెడ్ ఒబ్రేక్ ఫాస్ట్ పాలసీలను రూపొందించి, పెట్టుబడిదారులకు అనువైన వాతావరణాన్ని కల్పించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో అనుమతులు ఇస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక రంగానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయన్నారు.

**సంస్కృతి - ఉత్సవాలు - పుష్కరాలు**

రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పేలా విజయవాడ, విశాఖ, అరకు చలి ఉత్సవం, గండికోట, అమరావతి ఆవకాయ్ వంటి అనేక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు "సక్సెస్ స్టోరీ"గా నిలిచాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. 2019-24 వరకు గత ప్రభుత్వం ఏనాడూ ఈ తరహా ఉత్సవాలను నిర్వహించలేదని విమర్శించారు. పర్యాటకాన్ని తమ స్వంత లాభాలకే వినియోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్నదే తమ ఉద్దేశమన్నారు. తద్వారా ఏపీ బ్రాండ్ పెరిగి పర్యాటకుల రాక పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్కో పర్యాటక ఉత్సవాన్ని ఒక్కొక్క ఈవెంట్ సంస్థతో నిర్వహిస్తున్నామన్నారు. 2027లో జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో టెంట్ సిటీలు, ప్రత్యేక ప్యాకేజీలతో ఘనంగా నిర్వహిస్తామన్నారు.సమిష్టి కృషితో పుష్కరాలను విజయవంతం చేయాలని నిర్ణయించామన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్, కాకినాడ, రాజమహేంద్రవరం, ఏలూరు, పశ్చిమగోదావరి తదితర 6 జిల్లాల్లో ఏ ఘాట్ లో స్నానం చేసిన అదే పుణ్యఫలం దక్కుతుందని ప్రవచనకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించనున్నామన్నారు. నవ జనార్థన పారిజాతం(వైష్ణవాలయాలు), పంచారామాలు, రాష్ట్రంలోని జ్యోతిర్లింగాలు చూసేలా ప్యాకేజీలు రూపొందిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను పునరుద్ధరిస్తున్నామని, రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచ్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిందని వెల్లడించారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సినీనటుడు బాలకృష్ణతో చర్చించామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును పునర్ముద్రించనున్నామని తెలిపారు. పర్యాటక రంగంతో పాటు కళా, సాంస్కృతిక రంగాలను గత ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. గడిచిన ఐదేళ్లలో కళాకారులను గౌరవించలేదన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉగాది, కందుకూరి పురస్కారాలు ప్రదానం చేశామన్నారు. త్వరలోనే మళ్లీ ఈ పురస్కారాలు ఇవ్వనున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డులను ఇస్తామన్నారు. ఇప్పటికే పర్యాటక, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన అకాడమీలకు ఛైర్మన్లను, సభ్యులను నియమించుకున్నామని త్వరలోనే వారితో సమావేశమై ముందుకు వెళ్తామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో డిజిటల్ పేమెంట్స్ వల్ల పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని సాక్ష్యాత్తు నాటి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డే చెప్పారన్నారు. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం..తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జరిగిన తప్పును సమర్థించుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న యాత్రలు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమన్నారు. ఆయన చేయాల్సింది ఓదార్పు యాత్రలు కాదు ప్రాయశ్చిత యాత్రలు అన్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

సింగపూర్ విజిటర్ సెంటర్, దుబాయ్ టూరిజం హబ్ ల మాదిరిగా రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు, సందర్శకుల సౌకర్యాలు మరింత బలోపేతం చేసేందుకు,అంతర్జాతీయ పర్యాటక డెస్క్ లు, ప్రధాన పర్యాటక అగ్రిగేటర్లకు స్థలాలు, వీసా ఫెసిలిటేషన్ కౌంటర్లు ఏర్పాటు కోసం రూ.100 కోట్లతో అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్ పీరియన్స్, ఇంటర్ ప్రెటేషన్ మరియు ఇన్ఫర్మేషన్ సెంటర్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరామని మంత్రి దుర్గేష్ అన్నారు. అమరావతిలో పర్యాటక భవన్ కు సంకల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60కి పైగా ప్రదేశాలలో వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజం ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్లూ ఫ్లాగ్ బీచ్‌లు, ఎకో-టూరిజం మరియు టెంట్ సిటీలను విస్తరించడం తమ ప్రాధాన్యత అన్నారు. బీచ్ షాక్, మైస్, ఫిల్మ్ టూరిజం కోసం కొత్త విధానాలను ఖరారు చేస్తామన్నారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించామన్నారు. కేవలం సినిమాలకే పరిమితమైన వినోదాన్ని ప్రజల చెంతకు, ప్రకృతి ఒడిలోకి చేర్చి, రాష్ట్ర గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. 2047 నాటికి ఏపీని అంతర్జాతీయ పర్యాటక చిత్రపటంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వం పర్యాటక, సాంస్కృతిక రంగాలను నాశనం చేసిందని, తాము పారదర్శకతతో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.మిషన్ -2029కి అనుగుణంగా ఆర్థిక వృద్ధి, ఉపాధి, సాంస్కృతిక మార్పిడికి కీలకమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర పర్యాటక విధా నాలు, నిర్దేశిత లక్ష్యాలపై చర్చించి బ్రాండింగ్, మార్కెటింగ్, ఉత్పత్తి, ప్రాజెక్టులు, పెట్టుబడులు, భాగస్వామ్యం, టెక్ ఎనేబుల్‌మెంట్, క్రియేటివ్ ఎకానమీ, కెపాసిటీ బిల్డింగ్ తదితర ఆరు అంశాలపై ఏపీ పర్యాటక రంగం ముందుకు తీసుకువెళ్తోందని భావిస్తున్నామన్నారు.ఇటీవలే పర్యాటక శాఖకు బ్రాండింగ్, మార్కెటింగ్, ఈవెంట్స్ నిర్వహణ కోసం రూ.150 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఏడాదంతా కార్యక్రమాలతో పర్యాటక రంగానికి కొత్త శోభ తెచ్చేదిశగా 8 మెగా ఈవెంట్స్, 11 నేషనల్ ఫెయిర్స్, 10 ఇంటర్నేషన్ ఫెయిర్స్ కు రూపకల్పన చేస్తున్నామన్నారు. ఏపీలో వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తే తాము పెట్టుబడులు పెడతామని జర్మనీ దేశం ఐటీబీ బెర్లిన్ సదస్సులో తెలిపిందన్నారు. వియత్నాం దేశం రాష్ట్రంతో అనుసంధానం కోసం చర్యలు ప్రారంభించిందన్నారు.

**పర్యాటకుల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట**

అటవీ, పర్యాటక, దేవాదాయ, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ వంటి శాఖలతో కూడిన సబ్ కమిటీ భేటీలో పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో దేవీపట్నం, పాపికొండలు తదితర ప్రాంతాల్లో జరిగిన దుష్పరిణామాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజమహేంద్రవరంలో పులిని పట్టుకోవడంలో అటవీ అధికారులు సక్సెస్ అయ్యారని వారిని అభినందించారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు, యాత్రికుల భద్రతా ప్రమాణాల దృష్ట్యా ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ సిద్ధం చేశామన్నారు.

**నిడదవోలు నియోజకవర్గ ప్రగతి**

మంత్రిగా దుర్గేష్ తన నియోజకవర్గమైన నిడదవోలు అభివృద్ధిని ప్రస్తావిస్తూ, 20 నెలల్లో ?500 కోట్లతో సమగ్రాభివృద్ధి చేపట్టామని తెలిపారు. నిడదవోలుకు 'స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ' హోదా సాధించామన్నారు. పట్టణ అభివృద్ధికి రూ.110 కోట్లు, అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ.3 కోట్లు కేటాయింపులకు కృషి చేశానన్నారు. తద్వారా కోట సత్తెమ్మ ఆలయ అభివృద్ధి చేపడుతామన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం మరియు జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆయన వివరించారు.

## ఆదిత్య వాలంటీర్ హరిప్రియను
# అభినందించిన మంత్రి కందుల, ఎమ్మెల్యేలు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన తృతీయ బీకాం విద్యార్థిని మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ఎం.హరిప్రియ హస్తినాపురంలో, జాతీయ సేవా పథకం తరపున ప్రియార్టీ నుండి ఆర్డీకి ఎంపికైన వాలంటీర్‌గా గణతంత్ర దినోత్సవ వేడుకలలో కవాతు చేసి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణ, ప్రధాని నరేంద్ర మోడీల మన్ననలను పొందినదని రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. శుక్రవారం ఉదయం జె ఎన్ రోడ్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆమెకు ఆశీస్సులు అందజేసి అభినందించారని గంగిరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. గంగిరెడ్డి మాట్లాడుతూ 2008 నుండి ఇప్పటివరకు 21మంది హస్తినలో గణతంత్ర దినోత్సవంలో మార్చింగ్ (కవాతు) చేశారని,విద్యార్థులను సర్వ సమగ్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, సాంస్కృతిక సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే విధంగా ప్రేరణ కలిగిస్తామని గంగిరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి హరిప్రియను ప్రత్యేకంగా అభినందించారు.ఆమె విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్స్ మరియు డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు తదితర ప్రోగ్రామ్ ఆఫీసర్స్‌కు తమ అభినందనలు తెలియజేశారు.

# జీ తెలుగు ఆట కొత్త సీజన్


- ఫిబ్రవరి 7న నుంచి ప్రారంభం
- ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు..

**టీవీ కంటే 48 గంటల ముందుగానే ప్రతి గురు, శుక్రవారాల్లో జీ5లో**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటి కప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీతెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడంలోనూ ముందుంటుంది. తెలుగు టెలివిజన్ చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డాన్స్ రియాలిటీ షో జీ తెలుగు 'ఆట'. ఈ కార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డాన్సర్లను వెలుగులోకి తీసుకొచ్చిన జీ తెలుగుఆట సరికొత్త సీజన్తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుల్లితెర పాపులర్డాన్స్ షో 'ఆట' సరికొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం, ప్రతి శని, ఆదివారాల్లోరాత్రి 9గంటలకు, మీజీ తెలుగులో.. ఫిబ్రవరి 5 నుంచి ప్రతి గురు, శుక్రవారాల్లోకొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48 గంటల ముందే మన జీ5లో! ఎందరో ప్రతిభావంతులను వెండితెరకు పరిచయం చేసిన ఆట సరికొత్త సీజన్కి ఎనర్జిటిక్ యాంకర్సుధీర్ వాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆట టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరాభరద్వాజ్ మార్గదర్శకత్వంలో 16మంది ప్రతిభావంతులు పోటీపడనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి రాధికాశరత్కుమార్, కొరియోగ్రాఫర్జానీ మాస్టర్, మెగాడాటర్ నిహారికా కొణిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఆటసరికొత్త సీజన్ ప్రారంభ ఎపిసోడ్లో అద్భుతమైన ప్రదర్శనలతో కంటెస్టెంట్స్పోటీపడనున్నారు. ఇటీవల బ్లాక్బస్టర్ హిట్ సాంగ్స్ 'సూసేకి అగ్గిపుల్ల', 'చుట్టమల్లే', 'గిర గిర గిర'వంటి పాటలకు అద్భుతమైన కొరియోగ్రఫీతో కంటెస్టెంట్లు, మెంటర్లు డాన్స్ చేసి అలరించనున్నారు. అంతేకాదు, యాంకర్సుధీర్ ప్రస్థానంపై కంటెస్టెంట్ అక్షత ప్రదర్శన అందరినీ ఆకట్టుకోనుంది. కొరియోగ్రాఫర్గా రాణిస్తున్న రాప్టర్ యువరాజ్ కంటెస్టెంట్గా ఆట టైటిల్ పోరులోదిగనున్నారు. అద్భుతమైన ప్రదర్శనలు, భావోద్వేగ క్షణాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగనున్న ఈ కార్యక్రమం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు వేదికగా ప్రసారం కానుంది.

## మంగళగిరిలో నారా లోకేష్‌ను కలిసిన
# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐ.టి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నీ జరిగిన వర్క్ షాప్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మరియు రాజానగరం నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణచౌదరి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాను సారం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ కర్రి అప్పలస్వామి, కాకినాడ



జిల్లా నియోజకవర్గ స్టేట్ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ తాళాబత్తుల సాయి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మార్గిన వాసు కార్యక్రమంలో ఆయనను కలిసి పాల్గొన్నారు.

# మోడల్ ఘాట్ నమూనాను సిద్ధం చేయాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న 2027 మహా గోదావరి పుష్క రాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని అన్ని స్నాన ఘాట్లు ఒకే ఆకృతిలో, ఒకే స్ట్రెచ్‌లో ఉండేలా మోడల్ ఘాట్ నమూనాను సిద్ధం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ధవళేశ్వరం నుంచి సరస్వతి ఘాట్, మార్కండేయ ఘాట్, పుష్కర్ ఘాట్ వరకు ఉన్న పలు ఘాట్లను ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఆర్ఎంసి కమిషనర్ రాహుల్ మీనాలతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, పుష్కర పుణ్య స్నానాలు ఏర్పాట్ల నేపథ్యంలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు చేసుకునేలా సౌకర్యాలు కల్పించడమే ప్రథమ లక్ష్య మని తెలిపారు. శివరాత్రి సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను పుష్కరాలకు తొలి ట్రైల్ రన్‌గా భావించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పనులు చేప ట్టాలన్నారు. ముందుగా ఒక మోడల్ ఘాట్‌ను నిర్మించి, అదే డిజైన్‌ను మిగిలిన ఘాట్లకు అనుసరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో మోడల్ ఘాట్ నమూనాను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ప్రముఖుల సందర్శనల సమయంలో కూడా సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక స్నాన ఘట్టాలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.భక్తుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా సెక్యూరిటీ మరియు క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లు పకడ్బందీగా రూపొందించాలని ఎస్పీ డి. నరసింహ కిషోర్ అధికారులను ఆదేశించారు. స్నాన ఘాట్ల వద్ద రాకపోకలకు సంబంధించి రూట్ మేనేజ్‌మెంట్ అమలు చేయాలని, ఎక్కడా తాకిడి లేకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఘాట్ల అభివృద్ధిపై మున్సిపల్

**శివరాత్రి ఏర్పాట్లు 2027 గోదావరి పుష్కరాలకు తొలి ట్రైల్ రన్ : కలెక్టర్ కీర్తి చేకూరి**



కమిషనర్ రాహుల్ మీనా ప్రాథమిక కార్యాచరణను వివరించారు. ఘాట్ల వెంబడి పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, గ్రీనరీ అభివృద్ధి చేవట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసి కమిషనర్ రాహుల్ మీనా, ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఇరిగేషన్ ఎస్ఈ కె. గోపినాథ్, టూరిజం ఆర్డీ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, నగరపాలక సంస్థ, టూరిజం శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడా వాయిస్

# ఈడెన్ గార్డెన్స్‌లో హెట్‌మైర్ సిక్సర్ల జాతర..

## క్రిస్ గేల్ 17 ఏళ్ల రికార్డు బద్ధలు



టీ20 వరల్డ్ కప్ 2026లో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హెట్‌మైర్ చరిత్ర సృష్టించాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో హెట్‌మైర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సిక్సర్ల సునామీ సృష్టించిన అతను.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉన్న 17 ఏళ్ల నాటి రికార్డును బద్ధలు కొట్టాడు. టీ20 వరల్డ్ కప్ 2026లో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హెట్‌మైర్ చరిత్ర సృష్టించాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో హెట్‌మైర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సిక్సర్ల సునామీ సృష్టించిన అతను.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉన్న 17 ఏళ్ల నాటి రికార్డును బద్ధలు కొట్టాడు. కేవలం ఒక్క బంతి తేడాతో గేల్‌ను వెనక్కి నెట్టి, వరల్డ్ కప్‌లో విండీస్ తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు కెక్కాడు.

### గాల్లోకి 17 ఏళ్ల గేల్ రికార్డు

నిజానికి వెస్టిండీస్ క్రికెట్ అంటేనే సిక్సర్లు, పవర్‌ఫుల్ హిట్టింగ్. 2009 టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాపై క్రిస్ గేల్ కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది రికార్డు సృష్టించాడు. గత 17 ఏళ్లుగా ఏ వెస్టిండీస్ బ్యాటర్ కూడా ఆ రికార్డును అందుకోలేకపోయాడు. కానీ నేడు స్కాట్లాండ్‌పై షిమ్రాన్ హెట్‌మైర్ కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకుని గేల్ రికార్డును చెరిపివేశాడు. 177.77 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన హెట్‌మైర్, తన ఇన్నింగ్స్‌లో 6 భారీ సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. మొత్తం 36 బంతుల్లో 64 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు.

### విండీస్ బ్యాటర్ల దండయాత్ర

టాస్ గెలిచిన వెస్టిండీస్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు బ్రెండన్ కింగ్ (35), షే హోప్ (19) మొదటి వికెట్‌కు 54 పరుగులు జోడించినప్పటికీ వేగంగా ఆడలేకపోయారు. కానీ వన్ డౌన్ లో వచ్చిన హెట్‌మైర్ పిచ్‌పై అడుగుపెట్టిన క్షణం నుంచే విధ్వంసం మొదలుపెట్టాడు. అతడికి తోడుగా కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ (24), రూథర్‌ఫోర్డ్ (26) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. రూథర్‌ఫోర్డ్ కేవలం 13 బంతుల్లోనే 200 స్ట్రైక్ రేట్‌తో పరుగులు రాబట్టడం విశేషం.

### నిరాశ పరిచిన స్కాట్లాండ్ బౌలర్లు

కోల్‌కతా పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో స్కాట్లాండ్ బౌలర్లు హెట్‌మైర్ ధాటిని తట్టుకోలేకపోయారు. బ్రాడ్ క్యూరీ 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసి పర్వాలేదనిపించినా, మిగిలిన బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. షఫయాన్ షరీఫ్, డేవిడ్సన్, మైఖేల్ లీస్క్‌లకు తలో వికెట్ దక్కింది. వెస్టిండీస్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యం స్కాట్లాండ్‌కు పెద్ద సవాలుగా మారింది. విండీస్ బౌలింగ్ అటాక్ ముందు స్కాటిష్ బ్యాటర్లు ఎంతవరకు నిలబడతారో చూడాలి.

# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న అమెరికా..

## ఇరు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఇదే..



ముంబైలోని ప్రసిద్ధ వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 సందడి మొదలైంది. గ్రూప్-ఏలో భాగంగా భారత్, అమెరికా జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌తో టీమిండియా తన ప్రపంచకప్ వేటను ప్రారంభిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు మొదట బ్యాటింగ్‌కు దిగనుంది. వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముంబైలోని ప్రసిద్ధ వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 సందడి మొదలైంది. గ్రూప్-ఏలో భాగంగా భారత్, అమెరికా జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌తో టీమిండియా తన ప్రపంచకప్ వేటను ప్రారంభిస్తోంది. తాజా సమా చారం ప్రకారం.. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అమె రికా కెప్టెన్ మోనాంక్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు మొదట బ్యాటింగ్‌కు దిగనుంది. వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### వాంఖడేలో పరుగుల విందు

ముంబైలోని వాంఖడే స్టేడియంలో నేడు భారత్, అమెరికా మధ్య హై-వోల్టేజ్ పోరు మొదలైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్ తెలివిగా మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. రాత్రి వేళ మంచు (ఱవఘ) ప్రభావం ఉంటుందనే ఉద్దేశంతో ఛేజింగ్‌కు మొగ్గు చూపాడు. అయితే బ్యాటింగ్‌కు స్వర్గధామం వంటి వాంఖడే పిచ్‌పై భారత్ మొదట బ్యాటింగ్ చేయడం అభిమానులకు పండగే. ప్రాక్టీస్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 240 పరుగులు చేసిన భారత బ్యాటర్లు, అదే ఊపును అమెరికాపై కూడా కొనసాగించాలని చూస్తున్నారు. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా విరుచుకుపడటానికి సిద్ధంగా ఉన్నారు.

### సిరాజ్ ఎంట్రీ.. హర్షిత్ రాణా అవుట్

వరల్డ్ కప్ ప్రారంభానికి ముందే భారత జట్టులో ఒక కీలక మార్పు జరిగింది. యువ పేసర్ హర్షిత్ రాణా ప్రాక్టీస్ మ్యాచ్‌లో మోకాలి గాయానికి గురికావడంతో టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. బిసిసిఐ మెడికల్ టీమ్ సూచనల మేరకు అతని స్థానంలో అనుభవజ్ఞుడైన మహమ్మద్ సిరాజ్‌ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. సిరాజ్ రాకతో భారత పేస్ విభాగం మరింత బలోపేతమైంది. జస్ప్రీత్ బుమ్రా జ్వరంతో బాధపడుతున్నాడనే వార్తల నేపథ్యంలో, సిరాజ్ పాత్ర ఈ మ్యాచ్‌లో కీలకం కానుంది. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ లేదా వరుణ్ చక్రవర్తిలలో ఎవరిని తీసుకుంటారనే సస్పెన్స్ మరికొద్ది సేపట్లో వీడనుంది.

### అమెరికాను తక్కువ అంచనా వేయలేం

గత ఏడాది ఆడిన 9 మ్యాచ్‌ల్లో 8 గెలిచిన అమెరికా జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌కు గట్టి పోటీ ఇచ్చి కేవలం 7 పరుగుల తేడాతోనే ఓడిపోయింది. 2024 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌ను ఓడించి సంచలనం సృష్టించిన చరిత్ర అమెరికాకు ఉంది. ఆ మ్యాచ్‌లో భారత్ కూడా అమెరికా నిర్దేశించిన 110 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి 19వ ఓవర్ వరకు కష్టపడాల్సి వచ్చింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు విఫలమైన ఆ రోజును గుర్తుంచుకుని, నేడు సూర్య సేన అత్యంత జాగ్రత్తగా అమెరికాను ఢీకొట్టాలని చూస్తోంది.

### టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్

అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివం దూబే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, వరుణ్ చక్రవర్తి.

### అమెరికా ప్లేయింగ్ ఎలెవన్

ఆండ్రీస్ గౌస్, సైతేజ ముక్కామల్ల, మోనాంక్ పటేల్ (కెప్టెన్/కీపర్), షాయన్ జహంగీర్, మిలింద్ కుమార్, హర్మీత్ సింగ్, శుభమ్ రంజనే, మహమ్మద్ మోసిన్, అలీ ఖాన్, నోస్తుష్ కెంజిగే, సౌరభ్ నేత్రావల్కర్.



సినీ వాయిస్ CINEMA

# అందాల శ్రద్ధాకు ఆఫర్లు కరువాయే..

## నెట్టింట మాత్రం అదే హవా..!

టాలీవుడ్ హాట్ బ్యూటీ శ్రద్దాదాస్. ఈ అందాల భామ గురించి తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. దాదాపు 20 ఏళ్లుగా సినీరంగంలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తున్నప్పటికీ సరైన స్టార్ డమ్ కోసం ఇంకా ఎదురుచూస్తుంది ఈ బ్యూటీ. టాలీవుడ్ హాట్ బ్యూటీ శ్రద్దాదాస్. ఈ అందాల భామ గురించి తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. దాదాపు 20 ఏళ్లుగా సినీరంగంలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తున్నప్పటికీ సరైన స్టార్ డమ్ కోసం ఇంకా ఎదురుచూస్తుంది ఈ బ్యూటీ. 40 ఏళ్లకు చేరువలో ఉన్న ఈ వయ్యారి.. చెక్కు చెదరని గ్లామర్ సొగసులతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపుతున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఓ వైపు చీరకట్టులో కట్టిపడేస్తూనే మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో మతిపోగొడుతోంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ భాషలలో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 20 సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటివరకూ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. అల్లు అర్జున్, ప్రభాస్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించిన అనుకున్నంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది శ్రద్దాదాస్. ప్రస్తుతం ఈ బ్యూటీ అడపాదడపా సినిమల్లో మెరుస్తుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాలతో ఆకట్టుకుంటుంది. తన గ్లామర్ తో దర్శకనిర్మాత దృష్టిని ఆకర్షిస్తుంది శ్రద్దాదాస్. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఫోటోలకు యమా డిమాండ్ ఉంటుంది. నెటిజన్స్ ఈ బ్యూటీ పిక్స్ కు తెగ లైకులు కామెంట్స్ చేస్తున్నారు.

# సినిమా చూసి మహేష్ ఆ స్టార్ హీరోకు ఫోన్ చేసి ఏం చెప్పారంటే..



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమా పనిలో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే మహేష్ బాబు ఓ స్టార్ హీరోకు ఫోన్ చేసి మాట్లాడిన విషయాన్నీ నటుడు బ్రహ్మాజీ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఫుల్ బిజీగా ఉన్నారు నటుడు బ్రహ్మాజీ. హీరోగా కెరీర్ మొదలు పెట్టిన ఆయన ఆతర్వాత విలన్ గానూ నటించి మెప్పించారు. ఇక ఇప్పుడు సహాయక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు. ఎన్నో సినిమాల్లో సహాయక పాత్రలో నటించారు బ్రహ్మాజీ.. ఈ మధ్యకాలంలో విడుదలవుతున్న సినిమాల్లో ఏదో ఒక పాత్రలో బ్రహ్మాజీ కనిపించి అలరిస్తూనే ఉన్నారు. కాగా గతంలో బ్రహ్మాజీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. సినిమా ఇండస్ట్రీలో హీరోల గురించి.. వారి మధ్య ఉండే బాండింగ్ గురించి బ్రహ్మాజీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, చిరంజీవి, నాగార్జున , వెంకటేష్.. వీళ్లందరి సినిమాల్లో నేనుంటాను. వీళ్ల కొడుకుల సినిమాల్లో కూడా ఉంటున్నాను. వీరందరూ చాలా మంచి వ్యక్తులు. జనాలు, ముఖ్యంగా అభిమాన సంఘాలు, వీళ్లకి వాళ్లకి పడదని అనుకోవడం వట్టిదే. ప్రతి సినిమా విడుదలైనప్పుడు ఒక పెద్ద సూపర్ స్టార్ మరొక హీరోకి ఫోన్ చేసి, 'అదరగొట్టేశావ్, చాలా బాగా చేశావ్' అని చెబుతాడు. డైరెక్టర్లు కూడా మాట్లాడుకుంటూ ఉంటారు. ఇది అభిమానులకు తెలియదు, వాళ్లు వైరం అనుకుంటారు అని బ్రహ్మాజీ అన్నారు. ఉదాహరణగా, మహేష్ బాబు 'జనతా గ్యారేజ్' చూసి ఎన్టీఆర్‌కు ఫోన్ చేయడం, ఎన్టీఆర్ 'శ్రీమంతుడు' చూసి మహేష్ బాబుకు ఫోన్ చేయడం వంటివి జరిగాయని తెలిపారు. ఇప్పటి జనరేషన్ హీరోలు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి వారు చాలా సన్నిహితంగా ఉంటారని, పార్టీలు, ఫ్యామిలీ ఫంక్షన్లలో కలుసుకుంటారని బ్రహ్మాజీ అన్నారు. అంతకు ముందు జనరేషన్ నటులకు సమయం దొరకక కలవలేకపోవచ్చని, కానీ సందర్భం వస్తే వారూ చాలా స్నేహపూర్వకంగా ఉంటారని చెప్పారు. అలాగే ప్రస్తుత రోజుల్లో సినిమాల్లో ప్రవేశించడం సులువైందని, కానీ ప్రతిభ ఉన్నవారే నిలబడతారని అన్నారు. రామ్ గోపాల్ వర్మ వంటి దర్శకులు చేసిన ప్రయోగాలు (5డి, ఐఫోన్‌తో సినిమా తీయడం వంటివి) ఎందరికో స్ఫూర్తినిచ్చాయని, తక్కువ బడ్జెట్‌లోనూ మంచి కంటెంట్‌తో సినిమాలు చేయవచ్చని చెప్పుకొచ్చారు బ్రహ్మాజీ.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైమ్ వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- తీర్పు వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com